

APTEL/26/A4813

# శ్రీ వార్త

జాతీయ తెలుగు దినపత్రిక

కొత్త ఆలోచన.. కొత్త వార్త




సంపుటి : 01 సంచిక :76 ఎడిటర్.: కూరేటి సతీష్ పేజీలు : 08, వెల రూ. 2రూ/ బుధవారం - 23 - సెప్టెంబర్ - 2026

Published From : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

## "మున్సిపల్ ఎన్నికల్లో అంతకన్నా ఎక్కువ సీట్లు గెల్చుకోవాలి"

- గుంటూరులో వైఎస్సార్‌సీపీ బలంగా ఉందని రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి అన్నారు.
- గుంటూరులో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలపై వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం జరిగింది.



గుంటూరులో వైఎస్సార్‌సీపీ బలంగా ఉందని రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి అన్నారు. గుంటూరులో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలపై వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం జరిగింది. మిగతా 2లో

## కర్బన ఉద్గారాలపై అభివృద్ధి చెందుతున్న దేశాలనే నిందించడం సరికాదు

- వాతావరణంలో కలుస్తున్న కర్బన ఉద్గారాలకు బాధ్యతను అభివృద్ధి చెందుతున్న దేశాలపైనే పెట్టడం సరికాదని ప్రధాని మోదీ అన్నారు.
- ఇందుకు కారణం అవుతున్న దేశాలను వదిలేసి ప్రతిసారీ భారత్ వంటి దేశాలనే నిందిస్తున్నారన్నారు.



వాతావరణంలో కలుస్తున్న కర్బన ఉద్గారాలకు బాధ్యతను అభివృద్ధి చెందుతున్న దేశాలపైనే పెట్టడం సరికాదని ప్రధాని మోదీ అన్నారు. ఇందుకు కారణం అవుతున్న దేశాలను వదిలేసి ప్రతిసారీ భారత్ వంటి దేశాలనే నిందిస్తున్నారన్నారు. మిగతా 2లో

## ఎండాకాలం బూచి చూపి రైతులకు నీళ్లివ్వరా?



- జూరాల ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు తక్షణమే నీటిని విడుదల చేయాలన్న డీకే అరుణ
- జలాశయంలో ప్రస్తుతం సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని వెల్లడి
- రైతులు చేపట్టిన ఆందోళనలకు బీజేపీ పూర్తి మద్దతు ఇస్తుందని స్పష్టీకరణ

పాలమూరు జిల్లాలోని జూరాల ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు తక్షణమే సాగునీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంటలు ఎండిపోయి నీటి కోసం రైతాంగం అల్లాడుతుంటే, రాబోయే ఎండాకాలాన్ని బూచిగా చూపి కాలువలకు నీటిని నిలిపివేయడం ఏమాత్రం సమంజసం కాదని మిగతా 2లో

# వికసిత్ భారత్‌లో తెలంగాణ కీలకం

### ఇక అప్పులపైనే ఆధారపడం

- ఆర్థిక వనరుల సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి
- కీలక ప్రాజెక్టులకు నిధుల కోసం ప్రైవేటు పెట్టుబడులపై దృష్టిపెడతాం... పెట్టుబడిదారుల నష్టభయం తగ్గించేలా ప్రభుత్వ నిధులను వ్యూహాత్మకంగా వినియోగిస్తాం
- 30 వేల ఎకరాల్లో నెట్-జీరో మెగాసిటీగా భారత్ ఫ్యూచర్ సిటీ
- తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని చేరుకోవడం కోసం ఇకపై కేవలం ప్రభుత్వ రుణాలపైనే ఆధారపడే పాత విధానానికి స్వస్తి పలుకుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు.
- మౌలిక వసతుల కల్పనకు నిధులు సమకూర్చుకొనే విధానంలో కచ్చితమైన మార్పు రావాలని ఆయన పేర్కొన్నారు.
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో ఢిల్లీలో శనివారం జరిగిన 'వికసిత్ భారత్ దిశగా దేశ ప్రయాణానికి ఆర్థిక వనరుల సమీకరణ'సదస్సులో తెలంగాణ నుంచి భట్టి విక్రమార్కతోపాటు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.



తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని చేరుకోవడం కోసం ఇకపై కేవలం ప్రభుత్వ రుణాలపైనే ఆధారపడే పాత విధానానికి స్వస్తి పలుకుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. మౌలిక వసతుల కల్పనకు నిధులు సమకూర్చుకొనే విధానంలో కచ్చితమైన మార్పు రావాలని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో ఢిల్లీలో శనివారం జరిగిన 'వికసిత్ భారత్ దిశగా దేశ ప్రయాణానికి మిగతా 2లో

## గురువులపై గొడ్డలి పార్టీ నాయకుల దాడులు క్షమించరాని నేరం



- మెగా డీఎస్సీలో ఎటువంటి అక్రమాలు జరగలేదు
- ఇదే మాట స్పష్టం చేసిన హైకోర్టు, విద్యాశాఖాధికారులు
- లిక్కర్ కేసుల నుంచి డైవర్షన్ కోసం దాడులు
- జగన్ కు దమ్ము, ధైర్యం ఉంటే చర్చకు రావాలి
- మెగా డీఎస్సీపైనా, గ్రూప్ 1 మూల్యాంకనంపైనా చర్చకు రెడీ
- జగన్ మాటలు నమ్మితే జైలుకే...
- రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు
- వైసీపీ క్యాడర్ కు మంత్రి సవిత హెచ్చరిక

'గురు బ్రహ్మ, గురు విష్ణుః, గురు దేవో మహేశ్వరః అంటూ గురువులను దైవంగా కొలుచుకునే సమాజం మనదని, అటువంటి దైవాలపై గొడ్డలి పార్టీ గూండాలు దాడి చేయడం దారుణం... ఒకవైపు లిక్కర్ స్కామ్, మరో వైపు గ్రూప్ 1 పోస్టుల మూల్యాంకనంలో అక్రమాలు బయటకు రావడంతో జగన్ బ్యాచ్ లో గగ్గోలు మొదలైంది... టీచర్ల ఆత్మగౌరం దెబ్బతిసేలా, వారిని కష్టాన్ని తక్కువ చేసి చూపేలా మెగా డీఎస్సీలో అక్రమాలు అంటూ విష ప్రచారం మిగతా 2లో

## దైవం వంటి గురువులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలుంటాయి

### టీచర్లపై దాడి నిందితులను వదిలిపెట్టం

- స్పోర్ట్స్ కోటా టీచర్లపై దాడికి దిగారంటూ లోకేశ్ ఆగ్రహం
- దేశానికి వన్నె తెచ్చిన క్రీడాకారులను జగన్ అవమానిస్తున్నారని ఆరోపణ
- రౌడీ షీటర్లు, గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను టీచర్లపైకి ఉసిగొల్పారని విమర్శ
- ప్రభుత్వ పాఠశాలలు, టీచర్ల జోలికి రావొద్దని హితవు



విజయవాడలో స్పోర్ట్స్ కోటా డీఎస్సీ-2025 టీచర్లపై దాడికి వైసీపీ మూకలు దాడికి దిగాయంటూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైసీపీపై తీవ్ర ఆరోపణలు చేస్తూ 'ఎక్స్'లో పోస్టు చేశారు. క్రీడాకారులుగా దేశానికి మిగతా 2లో

## జూరాల ఆయకట్టు పంటలను కాపాడాలి



రైతుల పక్షాన పోరాడుతున్న నేతల అరెస్టు దుర్మార్గం

కళ్లముందే పంటలు ఎండిపోయి అల్లాడుతున్న అన్నదాతల గోసను ప్రభుత్వం తీర్చాల్సిందిపోయి న్యాయమైన డిమాండ్‌తో నిరసనకు సిద్ధమైన బీఆర్ఎస్ శ్రేణులను అణచివేసేందుకు రేవంత్ సర్కారు కుట్ర చేస్తోందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక ప్రకటనలో మండిపడ్డారు.

కళ్లముందే పంటలు ఎండిపోయి అల్లాడుతున్న అన్నదాతల గోసను ప్రభుత్వం తీర్చాల్సిందిపోయి న్యాయమైన డిమాండ్‌తో నిరసనకు మిగతా 2లో

## పిఠాపురంలో రూ. 6 కోట్లతో 11 చెరువుల ఆధునీకరణ

### మైసమ్మ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన పవన్ కల్యాణ్

- పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ పర్యటన
- ఫక్రుద్దీన్ పాలెంలో సుందరీకరించిన చెరువు ప్రారంభం
- గ్రామాల్లో చెరువులను ఆహ్లాద, ఆరోగ్య కేంద్రాలుగా మార్చే ప్రణాళిక
- రాష్ట్రవ్యాప్తంగా రూ. 50 కోట్లతో 105 చెరువుల అభివృద్ధి



ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ సోమవారం సొంత నియోజకవర్గంలో పర్యటించారు. ఫక్రుద్దీన్ పాలెం గ్రామంలోని మైసమ్మ చెరువు గట్టుపై వెలసిన మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని, పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిగతా 2లో

## 'దబాయించడం, బుకాయించడమే కాదు... ఎదురుదాడికి దిగుతున్నారు.



- ఏపీలో ప్రజాస్వామ్యం ఉందా?: సజ్జల
- డీఎస్సీలో అక్రమాలు చేసి, ఆ తప్పుల నుంచి బయటపడేందుకే వెన్నుపోట్ల పార్టీ దాడుల్ని కొనసాగిస్తోందని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.
- ఎస్సీ అక్రమాలపై కూటమి ప్రభుత్వ ఆటలు సాగవని. న్యాయ స్థానాల ద్వారా పోరాడుతామని ఆయన హెచ్చరించారు.

డీఎస్సీలో అక్రమాలు చేసి, ఆ తప్పుల నుంచి బయటపడేందుకే వెన్నుపోట్ల పార్టీ దాడుల్ని కొనసాగిస్తోందని మిగతా 2లో

## నా పాలనలో ఏ డీఎస్సీలోనూ అవకతవకలు జరగలేదు

### ధైర్యం ఉంటే అసెంబ్లీకి రండి.. సాక్ష్యాధారాలతో నిరూపిస్తాం

- నారావారిపల్లి జన్మనిస్తే.. కుప్పం రాజకీయ జన్మనిచ్చింది : సీఎం చంద్రబాబు
- జూనియర్ డాక్టర్లకు ఏపీ సర్కార్ శుభవార్త.. స్టైఫండ్ పెంచుతూ ఉత్తర్వులు జారీ
- ఆయన జ్ఞాపకాలు మదిలో నిలిచి ఉంటాయి: శివప్రసాద్‌పై చంద్రబాబు
- మాజీ ఎంపీ నరమల్లి శివప్రసాద్ వర్ధంతి
- నివాళులర్పించిన సీఎం చంద్రబాబు
- శివప్రసాద్ తన చిన్ననాటి స్నేహితుడని పేర్కొన్న ముఖ్యమంత్రి
- మంత్రిగా, ఎంపీగా ప్రజాసేవతో పాటు సినిమా, నాటక రంగంలో ప్రత్యేకతను చాటుకున్నారన్న చంద్రబాబు



కుప్పంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డీఎస్సీ నిర్వహణపై ప్రతిపక్షాలు కావాలని అబద్ధపు ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. డీఎస్సీకి అసలైన చిరునామా చంద్రబాబు, టీడీపీయేనని, 16 వేల మందికి పైగా మిగతా 2లో

## 'సర్' ప్రక్రియ పేరుతో వికృత చేష్టలకు పాల్పడుతున్నారు



- సర్ పేరుతో వికృత చేష్టలకు పాల్పడుతున్నారన్న నారాయణ
- అద్వానీ, జైశంకర్ వంటి ప్రముఖులకు కూడా నోటీసులు జారీ చేశారని విమర్శ
- వివాహానంతరం మహిళల ఇంటిపేర్లు మారడాన్ని కూడా పెద్ద సమస్యగా చూపుతున్నారని మండిపాటు

ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా ప్రక్షాళన (సర్) పేరుతో చేపడుతున్న వింత, వికృత చర్యలు ప్రజల ప్రాథమిక ఓటు హక్కును కాపాడేలా లేవని, విజ్ఞతలేని తీరుతో ఓటర్లను తీవ్రంగా అవమానించేలా ఉన్నాయని సీపీఐ సీనియర్ నేత నారాయణ మిగతా 2లో

## ఖాజ్ పల్లి అంబేద్కర్ సెంటర్ లో 30 అడుగుల భారీ గణనాథుడి కొలువు. తొమ్మిది రోజులుగా వైభవంగా పూజలు



జిన్నారం శ్రీ వార్త ప్రతినిధి సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం ఖాజ్ పల్లి గ్రామ అంబేద్కర్ సెంటర్ వద్ద 30 అడుగుల భారీ వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి గత తొమ్మిది రోజులుగా విఘ్నేశ్వర స్వామి పూజలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు.భక్తి పారవశ్యం:లి జిన్నారం మండలం రూరల్ గ్రామమైన



ఖాజ్ పల్లిలోని ప్రధాన రహదారి పక్కనే ఉన్న అంబేద్కర్ విగ్రహం సెంటర్ లో ఈ భారీ గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. మెయిన్ రోడ్డులో ఉండడంతో నిత్యం వందలాది మంది భక్తులు, వాహనదారులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తున్నారు.తొమ్మిది రోజులుగా ఉదయం,సాయంత్రం అన్నదానం, భజన కార్యక్రమాలు, ప్రత్యేక అలంకరణలతో ఉత్సవాలు కన్నుల పండువగా సాగుతున్నాయి. స్థానిక యువకులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఏర్పాట్లు పకడ్బందీగా చేశారు.వినాయక చవితి నుండి నవరాత్రుల వరకు నిర్విఘ్నంగా పూజలు కొనసాగుతుండడంతో ఖాజ్ పల్లి సెంటర్ భక్తిమయంగా మారింది. నిమజ్జనానికి కూడా భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## కృష్ణా వర్సిటీలో "విలువల విద్య"పై అవగాహన సదస్సు






మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ విద్యాబోధనలో నైతిక, మానవీయ విలువల ప్రాముఖ్యతను వివరించేందుకు కృష్ణా విశ్వవిద్యాలయం, శ్రీ సత్యసాయి యూనివర్సిటీ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్ సంయుక్త ఆధ్వర్యంలో "విలువల విద్య"పై ఒకరోజు ప్రత్యేక అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించారు.వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కె.రాంజీ మాట్లాడుతూ, ఎఐసిటీఈ నిబంధనల ప్రకారం ఇంజనీరింగ్ కరికులంలో 'యూనివర్సల్ హ్యూమన్ వాల్యూస్' ను తప్పనిసరి కోర్సుగా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రాచీన కాలంలో నలంద, విక్రమశిల వంటి గొప్ప విశ్వవిద్యాలయాల ద్వారా భారతదేశం ప్రపంచానికి విలువలతో కూడిన విద్యను అందించిందని, స్వదేశీ గురుకులాల ద్వారానే ప్రపంచానికి 'గురు-శిష్య' సంబంధం పరిచయమైందని గుర్తుచేశారు.విద్యార్థుల్లో మానవీయ విలువలు, నైతికతను పెంపొందించేందుకు బెంగళూరుకు చెందిన శ్రీ సత్యసాయి సంస్థతో యం ఓ యు కుదుర్చుకున్నట్లు ప్రకటించారు.సదస్సులో వక్తలుగా కార్తీక్ వి.కె., సత్యజిత్ పాల్గొని విద్యార్థులు, అధ్యాపకులకు విలువల విద్యపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.ఉష, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.కోటేశ్వరరావు, అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సేంద్రీయ విధానంలో సాగు చేయాలి - సమన్వయకర్త డాక్టర్ డి సుధారాణి

-చీడపీడలపై రైతులకు శిక్షణ





ఘంటసాల, శ్రీవార్త న్యూస్ :మండలం తాడేపల్లి గ్రామంలో బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులు తమ గ్రామీణ అవగాహన కృషి అనుభవశీలో భాగంగా వరి పంటలో జీవ నియంత్రణ పద్ధతుల ద్వారా సమగ్ర చీడ పురుగుల యాజమాన్యంపై శిక్షణా నిర్వహించారు. కె.వి.కె సమన్వయకర్త డా. డి. సుధారాణి మాట్లాడుతూ పంటల సాగులో అధిక మోతాదులో రసాయన మందులు వినియోగశీ, 3,4, మందులు కలిపి పిచికారీతో సాగు ఖర్చు అధికశీతో పాటుగా రసాయన మందుల వినియోగ సామర్థ్యం తగ్గుతుందన్నారు. సేంద్రీయ విధానంలో పంటలను సాగుచేయడం, రసాయనేతర పద్ధతులు అవలంభించడం ద్వారా సాగు ఖర్చు తగ్గడమే కాకుండా అవశేష రహిత పంట ఉత్పత్తులు పొందవచ్చునని తెలిపారు కేవికే సస్యరక్షణ శాస్త్రవేత్త డా రేవతి, టిడిపి సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్ర బోస్, వీరభద్ర రావు, రైతులు బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## శ్రీ జలధీశ్వరుని దర్శించుకున్న తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి వెంకటేశ్వర రెడ్డి



ఘంటసాల, శ్రీవార్త న్యూస్ :మండల కేంద్రమైన ఘంటసాల వెంచేసున్న శ్రీ బాలపార్వతి సమేత జలధీశ్వర స్వామి వార్లను కుటుంబ సమేతంగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి ఏ వెంకటరెడ్డి కుటుంబ సభ్యులతో దర్శించి స్వామి వారికి అభిషేకం , అమ్మవారికి అర్చనలతో విశేష పూజలు నిర్వహించారు . జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకట రామకృష్ణ వారికి దేవాలయ పేరుతో వున్న శేష వస్త్రం , స్వామి వారి చిత్రపటం తో దేవాలయ లాంఛనాల జరిపారు . ఆలయ పురాతన చరిత్ర వివరించారు .ఆలయ అర్చకులు చావలి కృష్ణకిషోర్ పూజలు నిర్వహించి , ఆశీర్వచనాలు అందించారు

## శరవేగంగా గోగినేనిపాలెం ప్రధాన రహదారి నిర్మాణం

-సాస్కి నిధులు రూ.2.10కోట్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



ఘంటసాల, శ్రీవార్త న్యూస్ :మండల పరిధిలోని గోగినేనిపాలెం గ్రామ ప్రధాన రహదారి నిర్మాణ పనులు స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ద ప్రసాద్ ప్రత్యేక శ్రద్ధతో చురుకుగా జరుగుతున్నాయి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తన పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా మంజూరు చేసిన రూ.2.10కోట్లు సాస్కి నిధులతో ఈ రోడ్డు నిర్మాణం చేపట్టారు. కొడాలి- శ్రీకాకుళం ప్రధాన రహదారి నుంచి గోగినేనిపాలెం వెళ్లే ప్రధాన రహదారి 3.80 కిలోమీటర్లు నూతన తారు రోడ్డు నిర్మాణం జరుగుతోంది. పంచాయతీరాజ్ శాఖ డీఈఈ పగడాల సురేష్ బాబు, ఏఈ సీహెచ్.బ్రహ్మానందబాబు పర్యవేక్షణలో మంగళవారం రోడ్డు నిర్మాణంలో భాగంగా మెటల్ లేయర్ నిర్మాణం చేశారు. త్వరలో తారు లేయర్ నిర్మించి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేస్తామని డీఈఈ సురేష్ బాబు తెలిపారు.

## గణనాధుని మందిరాల వద్ద అన్నసమారాధనలు ప్రారంభించిన విక్కుర్తి



ఘంటసాల, శ్రీ వార్త న్యూస్ :వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు పలు ప్రాంతాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజలు, అన్నసమారాధన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.మండల పరిధిలోని తాడేపల్లి గ్రామంలో నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న విక్కుర్తి, ఘంటసాల గ్రామంలోని జగదీశ్వర





స్వామి ఆలయం వద్ద నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమంలోనూ పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా ఘంటసాల జగదీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు విక్కుర్తి శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు.వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు విక్కుర్తి శ్రీనివాసరావు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో డప్పు కళాకారులు, చర్మకారుల పింఛన్ల పరిశీలన



పామర్రు శ్రీ వార్త న్యూస్ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా మండల వ్యాప్తంగా చర్మకారులు మరియు డప్పు కళాకారుల సామాజిక భద్రతా పింఛన్ల వెరిఫికేషన్ ప్రక్రియ శరవేగంగా సాగుతోంది పామర్రు మండలంలోని పలు సచివాలయాల పరిధిలో మంగళవారం సంబంధిత సంక్షేమ శాఖ ఉద్యోగ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. లబ్ధిదారుల అర్హతలను నిశితంగా పరిశీలిస్తూ, సాంకేతిక వివరాలను సేకరిస్తున్నారు. దరఖాస్తుల్లో అనర్హుల ఏరివేతతో పాటు, నిజమైన లబ్ధిదారులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగకుండా చూడటమే ఈ వెరిఫికేషన్ ముఖ్య ఉద్దేశమని సిబ్బంది పేర్కొన్నారు. పింఛన్ దరఖాస్తుదారులైన వృద్ధులు, కళాకారులు తమ డాక్యుమెంట్లను సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులు సూచించారు.

## ఉచిత ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి:... సీఈఓ పద్మ



పామర్రు,శ్రీ వార్త న్యూస్ గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో అక్టోబర్ 20 వరకు నిర్వహిస్తున్న ఉచిత ఆధార్ ప్రత్యేక క్యాంపులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కృష్ణా జిల్లా జీఎస్‌డబ్ల్యూఓ సీఈఓ పద్మ కోరారు. ఆధార్ కార్డులలో పేరు, వయస్సు, చిరునామా తప్పుల సవరణ, బయోమెట్రిక్ అప్‌డేట్ మరియు కొత్త ఆధార్ నమోదు వంటి సేవలన్నీ ఈ క్యాంపుల ద్వారా ఉచితంగా అందించబడుతున్నాయని ఆమె మంగళవారం పేర్కొన్నారు. సాంకేతిక లోపాలను అధిగమించి, కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని స్పష్టం చేశారు. ప్రజలు పక్క ఊర్లకు వెళ్లి ఇబ్బంది పడకుండా, తమ పరిధిలోని సచివాలయ ఆధార్ కేంద్రాలకు వెళ్లి ఈ సేవలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సీఈఓ సూచించారు. ఈ ఉచిత ఆధార్ క్యాంపుల్లో ప్రజలను ఇబ్బంది పెడితే సంబంధిత సచివాలయ ఉద్యోగులను ఉపేక్షించడం జరగదని ఆమె హెచ్చరించారు.

## కాపునాడు అధ్యక్షులు గాళ్ల సుబ్రహ్మణ్యం మృతి పట్ల వాదా ప్రసాదరావు సంతాపం




అమరావతి శ్రీ వార్త న్యూస్ కాపునాడు అధ్యక్షులు గాళ్ల సుబ్రహ్మణ్యం (67) మృతిపట్ల ఎపి ఐక్యకాపునాడు అధ్యక్షులు వాదా ప్రసాదరావు, ఉపాధ్యక్షులు,న్యాయవాది జొన్నపల్లి సత్యనారాయణ తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసారు. బాల్యం నుండి సుబ్రహ్మణ్యం కాపుల అభ్యున్నతి కోసం పాటు పడిన మహోన్నత వ్యక్తి అని ఆయన అన్నారు. ఆయన తండ్రి గాళ్ల వెంకయ్య మాజీ మంత్రి స్వర్గీయ సంగిత వెంకటరెడ్డి, కాపునాడు వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఆకుల శివయ్య నాయుడు ( కాకినాడ ) లతో కలసి పని చేసారనీ వారన్నారు. విజయవాడ లోకికాపునాడు ఉద్యమానికి పునాది వేసింది గాళ్ల వెంకయ్య అనీ వారన్నారు. కాపుల కోసం జీవితాన్ని త్యాగం చేసిన సుబ్రహ్మణ్యం చిరస్మరణీయుడన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు.

## ఘనంగా పోషణ్ అభియాన్ మాసోత్సవాలు



పామర్రు/మంటాడ ,శ్రీ వార్త న్యూస్ పామర్రు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పమిడిముక్కల మండలం కపిలేశ్వరపురం సెక్టర్ మర్రి వాడ అంగన్‌వాడీ-కేంద్రంలో జాతీయ పోషణ్ అభియాన్ వేడుకలు మంగళవారం నిర్వహించారు. కేంద్ర నిర్వాహకులు ఏ నిర్మలకుమారి,బాల కుమారిల నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూపర్వైజర్ టి అనిత హాజరై మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలకు లభించే పోషకాలపై అవగాహన కల్పించారు. తక్కువ ఖర్చుతో లభించే ఆహార పదార్థాల ద్వారానే శరీరానికి అవసరమైన పూర్తి విటమిన్లు లభిస్తాయని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించాలని కోరారు. కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు బాలింతలు అంగనవాడి హెల్పర్లు పాల్గొన్నారు

## రాఘవేంద్ర హైట్స్‌లో సమానత్వానికి ప్రతీకగా వినాయక చవితి..

యువత ఆధ్వర్యంలో వైభవంగా ఉత్సవాలు





ఉయ్యూరు శ్రీ వార్త న్యూస్స్థానిక రాఘవేంద్ర హైట్స్ అపార్ట్‌మెంట్ ఆవరణలో వినాయక చవితి వేడుకలు లౌకికత్వానికి, సమానత్వానికి ప్రతీకగా ఏడు రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగాయి. పర్యావరణహిత మట్టి వినాయకుడిని ప్రతిష్టించి రాఘవేంద్ర హైట్స్ యూత్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.యువత ఆధ్వర్యంలో నిర్వహణలో ప్రత్యేకత ఏమిటంటే, సాధారణంగా పురుషులే కనిపించే పందిళ్ల నిర్వహణలో అబ్బాయిలతో పాటు అమ్మాయిలు సమాన భాగస్వామ్యంతో ముందుండి నడిపించారు. ఒకే మతానికి పరిమితం కాకుండా మతాలకు



అతీతంగా అంతా ఒకే కుటుంబంలా వేడుకలను నిర్వహించడం విశేషం.ఏడు రోజుల విశేషాలు:మహిళలు రాటా పూజ, పందిరి గుంజకు పూజలు, ఉండ్రాళ్ల నైవేద్యంతో వేడుకలను ప్రారంభించారు. 1వ రోజు: చిన్నారులతో సరస్వతీ దేవి పూజ, పుస్తకాలు, పెన్నులు పంపిణీ2వ రోజు:లి హనుమాన్ చాలీసా పారాయణం, ఆకు పూజ3వ రోజు:లి మహిళల విష్ణు సహస్రనామ పారాయణం4వ రోజు:లి మణిదీప వర్ణన, కోలాటం5వ రోజు:లి లలితా సహస్రనామ పారాయణం6వ రోజు:లి లక్ష్మీ గణపతి హోమం, వెంకటేశ్వర గానామృతం, ఉట్టి మహోత్సవం, మ్యూజికల్ చైర్స్, టగ్ ఆఫ్ వార్ పోటీలు7వ రోజు:లి మహా అన్నసంతర్పణ అనంతరం డప్పు చప్పుళ్లు, మేళతాళాలతో శోభాయాత్ర, నిమజ్జనం, దీపారాధనతో ముగింపుసామాజిక ఐక్యతకు పీఠం వేస్తూ పర్యావరణహితంగా ఉత్సవాలను విజయవంతం చేసిన యూత్ కమిటీని కాలనీవాసులు, స్థానికులు అభినందిస్తున్నారు.

వార్త
జాతీయ తెలుగు దినపత్రిక



# ఏఐపై అంబానీ ఫోకస్

## రిలయన్స్ ముసాయిదా మేనిఫెస్టో ఆవిష్కరణ
## ఉద్యోగుల ఉత్పాదకత పది రెట్లు పెంపు లక్ష్యం
## సమాజ శ్రేయస్సుపైనా ద ృష్టి

న్యూఢిల్లీ: ఆయిల్ నుంచి రిటైల్, టెలికం వరకు వివిధ రంగాల్లో విస్త ృతంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న రిలయన్స్ ఇండస్ట్రీస్ రాబోయే రోజుల్లో అధునాతన తయారీ సామర్థ్యాలతో ఏఐ ఆధారిత డీప్ టెక్ దిగ్గజంగా రూపాంతరం చెందాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆరు లక్షలకు పైగా ఉన్న ఉద్యోగుల ఉత్పాదకతను పది రెట్లు పెంచుకోవాలని, దేశ ఆర్థిక వ్యవస్థ, సమాజంపై పది రెట్లు సానుకూల ప్రభావం చూపేలా వ్యవహరించాలని నిర్దేశించుకుంది. ఈ లక్ష్య సాధనకు తోడ్పడేలా, కంపెనీ ఏఐ మేనిఫెస్టోను రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ మంగళవారం ఆవిష్కరించారు. 'మానవ చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన సాంకేతిక పురోగతి'గా క ృత్రిమ మేధను ఈ సందరరేగా అభివరి?ంచారు. దేశీయంగా డిజిటల్ పరివర్తనకు సారథ్యం వహించిన విధంగానే ఏఐ విప్లవానికి కూడా నేత ృత్వం వహించాలని నిర్దేశించుకున్నట్లు చెప్పారు. భద్రత, విశ్వసనీయత, జవాబుదారీతనం హామీతో ప్రతి భారతీయునికి అతి తక్కువ వ్యయాలతో ఏఐని అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. 'అధునాతన తయారీ సామర్థ్యాలతో ఏఐ ఆధారిత డీప్ టెక్ కంపెనీగా మారే దిశగా రిలయన్స్ ముందుకు సాగుతోంది. రిలయన్స్ ఏఐ ముసాయిదా మేనిఫెస్టోను సిద్ధం చేసుకున్నాం. కార్యాచరణ ప్రణాళిక అమలుకు ఇది గైడ్‌గా పనిచేస్తుంది' అని అంబానీ పేర్కొన్నారు.

### ఐడియాలకు ఆహ్వానం..

టెలికం, రిటైల్, ఎనర్జీ, మెటీరియల్స్, లైఫ్ సైన్సెస్, ఆర్థిక సేవలు, మీడియా తదితర వ్యాపార విభాగాలతో పాటు దాత ృత్వ కార్యకలాపాలవ్యాప్తంగా ఏఐని సమర్థవంతంగా వినియోగించుకునేందుకు ఉపయోగపడే ఐడియాలు ఇవ్వాలని ఉద్యోగులను అంబానీ కోరారు. జనవరి 10 నుంచి 26 వరకు కొత్త ఆలోచనలను తెలియజేయాలని సూచించారు. ఏఐ హార్డ్‌వేర్, రోబోటిక్స్‌లాంటి వాటితో సమర్థత, సుస్థిరత, సాంకేతిక స్వావలంబనను సాధించేందుకు గణనీయంగా అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

### మేనిఫెస్టో ఇలా..

మేనిఫెస్టో మొదటి భాగంలో అంతర్గత పరివర్తన, ఏఐని టెక్నాలజీ ప్రాజెక్టుగా కాకుండా కొత్త పని విధానంగా పరిగణించే అంశాలను చేర్చారు. రెండో భాగంలో దేశీయంగా ఏఐ పరివర్తనకు తోడ్పడే విజన్‌ని పొందుపర్చారు. కొనుగోళ్ల నుంచి చెల్లింపుల వరకు, నియామకాల నుంచి రిటైర్మెంట్ల వరకు, ప్లాంటు నుంచి పోర్టు వరకు కీలకమైన విధుల్లో మానవ ప్రమేయాన్ని తగ్గించే విధంగా, నిర?యాల ప్రక్రియకు తోడ్పడేలా సంస్థవ్యాప్తంగా ఏఐతో పని విధానాల్లో మార్పులను తొలి భాగంలో ప్రస్తావించారు. డేటా, సమన్వయం, భద్రత, వివిధ వ్యాపారాలవ్యాప్తంగా పర్యవేక్షణ మొదలైన వాటన్నింటికీ ప్రమాణాలు నిర్దేశించేలా పన్నెండు అంచెల డిజిటల్ ఫంక్షనల్ కోర్ (డీఎఫ్‌సీ) ఉంటుంది. తమ వ్యాపారాలు, దాత ృత్వ కార్యకలాపాల ద్వారా ఏఐ ఆధారిత భారతదేశ పరివర్తనకి తోడ్పడాలనే రిలయన్స్ ఆకాంక్షలను ప్రతిఫలించేలా రెండో భాగం ఉంటుంది. ఆరోగ్య సంరక్షణ, విద్య, సమ్మిళిత ఆర్థిక సర్వీసులు మొదలైన వాటిల్లో ఏఐ దన్నుతో కొత్త సొల్యూషన్స్, కొత్త మెటీరియల్స్‌ను కనుగొనేందుకు అపార అవకాశాలు ఉన్నాయని అంబానీ చెప్పారు




# సోషల్ మీడియా వినియోగం.. ఇండియన్ ఆర్మీ కొత్త రూల్స్!

భారత సైన్యం.. తమ సిబ్బందికి సోషల్ మీడియా వినియోగంపై ఉన్న నిబంధనలను పాక్షికంగా సవరించింది. గతంలో ఉన్న కఠినమైన నిషేధాలను సడలిస్తూ, ఎంపిక చేసిన కొన్ని ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో నిష్క్రియాత్మక భాగస్వామ్యాన్ని అనుమతిస్తూ ఆర్మీ హెడ్ క్వార్టర్స్ కొత్త ఉత్తర్వులను జారీ చేసింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఇంటెలిజెన్స్ (డీజీఎంఐ) రూపొందించిన ఈ నూతన మార్గదర్శకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది.

### ఏమిటీ నిష్క్రియాత్మక భాగస్వామ్యం?

కొత్త విధానం ప్రకారం.. సైనిక సిబ్బంది ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ (గతంలో ట్విట్టర్) వంటి ప్లాట్‌ఫామ్‌లను సమాచారం తెలుసుకోవడానికి లేదా కంటెంట్‌ను చూడటానికి మాత్రమే ఉపయోగించవచ్చు. అయితే.. ఈ ప్లాట్‌ఫామ్‌లలో ఎటువంటి యాక్టివ్ ఎంగేజ్‌మెంట్ ఉండకూడదు. అంటే..

పోస్ట్‌లు పెట్టడం, ఫొటోలు అప్‌లోడ్ చేయడం చేయకూడదు.

### ఇతరుల పోస్టులపై వ్యాఖ్యానించడం నిషేధం.

లైక్ చేయడం, షేర్ చేయడం లేదా పోస్టులకు రియాక్ట్ అవ్వడం వంటివి చేయకూడదు.

డైరెక్ట్ మెసేజ్‌లు పంపడంపై కూడా నిషేధం కొనసాగుతుంది.

### ఇన్‌స్టాగ్రామ్‌కు అధికారిక అనుమతి

ఈ అప్‌డేట్‌లో భాగంగా ఇన్‌స్టాగ్రామ్‌ను అధికారికంగా.. 'పరిమిత వినియోగ' సోషల్ మీడియా జాబితాలో చేర్చారు. కేవలం నిఘా, సమాచార సేకరణ ప్రయోజనాల కోసం మాత్రమే దీన్ని వాడాలని, వ్యక్తిగత అభిప్రాయాలను పంచుకోవడానికి వీల్లేదని ఉత్తర్వులు స్పష్టం చేస్తున్నాయి.

### కమ్యూనికేషన్, ప్రొఫెషనల్ ప్లాట్‌ఫామ్‌లు

వాట్సాప్, టెలిగ్రామ్, సిగ్నల్, స్కైప్ యాప్‌లను సాధారణ స్థాయి సమాచార మార్పిడికి ఉపయోగించవచ్చు. అయితే, గ్రహీత ఎవరో కచ్చితంగా తెలిసినప్పుడు మాత్రమే కమ్యూనికేట్ చేయాలి. దీనికి పూర్తి బాధ్యత సదరు సిబ్బందిదే. లింక్డ్‌ఇన్ వ ృత్తిపరమైన అవసరాల కోసం, అంటే రెజ్యూమ్‌లు అప్‌లోడ్ చేయడం లేదా ఉద్యోగ సమాచారం కోరడం వంటి పనులకు మాత్రమే దీన్ని అనుమతిస్తారు. యూట్యూబ్, కోరా వీటిని కేవలం జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి, సమాచారాన్ని యాక్సెస్ చేయడానికి మాత్రమే వాడాలి.




### కఠినమైన హెచ్చరికలు

సౌలభ్యాలను కల్పిస్తూనే సైన్యం కొన్ని అంశాలపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తోంది. క్రాక్డ్ సాఫ్ట్‌వేర్‌లు, ఉచిత మూవీ పోర్టల్స్, టొరెంట్, వెబ్ ప్రాక్సీలు, వీపీఎన్ సర్వీలకు వాడకూడదు. చాట్ రూమ్‌లు, ఫైల్ షేరింగ్ ప్లాట్‌ఫామ్‌ల జోలికి వెళ్లవద్దని సూచించింది. క్లౌడ్ ఆధారిత డేటా సేవల వినియోగంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది.

### 2020లో 89 యాప్‌లపై నిషేధం

జులై 2020లో చైనాతో సరిహద్దు ఉద్రిక్తతలు, సైబర్ భద్రతా ముప్పుల నేపథ్యంలో.. భారత సైన్యం ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ సహా 89 యాప్‌లను తక్షణమే తొలగించాలని తన సిబ్బందిని ఆదేశించింది. ఇందులో కేంద్ర ప్రభుత్వం నిషేధించిన 59 చైనా యాప్‌లు కూడా ఉన్నాయి. తాజా సవరణలు సైనిక భద్రతను కాపాడుతూనే మారుతున్న సాంకేతిక అవసరాలకు అనుగుణంగా సిబ్బందికి కొంత వెసులుబాటు కల్పించే ప్రయత్నంగా కనిపిస్తున్నాయి.

# ఆనె పరిగెతో ఇన్ని లాభాలా!



గమనించవచ్చు. అక్కడి చెంచుల అభిప్రాయం మేరకు ఈ చెట్లు చాలా వరకు కనుమరుగవుతున్నాయి. వీటిని అభివృద్ధి పరిచే అవసరం ఎంతైనా ఉంది.

### ఆనె పరిగె పండు ఉపయోగాలు

పండ్లు తెలుపు రంగులో ఆకర్షణీయంగా ఉంటాయి. పండులో గుజ్జు కొంత వరకు పిండిగా ఉండి రుచికరంగా ఉండటం వలన చెంచులు ఈ పండ్లను బాగా ఇష్ట పడుతారు. జీవాలు వీటి ఆకులను బాగా ఇష్టపడతాయి. పంటపొలం చుట్టూ తెల్లపరిగె కొమ్మలను కంచెగా వేసుకొని పశువులు ఇతర జంతువుల నుండి పంటను కాపాడుకోవచ్చు. రాలిన పండ్లను ఉడుతలు, కుందేళ్లు ఇతర జంతువులు ఇష్టంగా తింటాయని చెంచులు అన్నారు.

ఈ అడవి పండుకు ఇంగ్లీష్ పేరు: వైల్డ్ జుజుబె. తెలుగు పేర్లు: గొట్టె తీగ, పిండి పరిఘము, ఆనె పరిగె, తెల్ల పరిగె. అస్సామీస్: బిధావో భోగారి, బోన్ బాగరి, బోన్ బొగోరి, డిండవో బోగన్. ఒరియా: తినకోలి. కన్నడ: కట్టిలండల్, బేలహదు, బిళీముళ్ళిహను, కనిక, కొట్ట ముల్లుహణ్ణు.

గుజరాతీ: తోరన్. తమిళం: కట్టిలండల్, తోతరి, తోటన. మలయాళం: జాలి, కొ ట్ట వ ు ు ళ్ ్ళ , తొడలి, తుటరి, మలంతుటలీ. మరాఠీ: తురన్, తోరణ. హిందీ: చూర్ణ, సూరన్. సంస్కృతం: ఘంటా అని పిలుస్తారు. ప్రాంతాలను బట్టి ఉచ్చారణలో కొంత తేడా ఉంటుంది. ఇది జిట్ట రేగు కుటుంబానికి చెందినది. దీనికి కూడా ముండ్లు కురచగా జంటగా కానీ ఒంటరిగా కానీ ఉంటాయి. తెల్ల పరిగె దాదాపు 5--7 మీటర్లు ఎత్తు వరకు పెరుగుతుంది. మానుకు దగ్గరలో వేరే చెట్టు ఉంటే దాని సహాయంతో తీగలా కూడా పెరుగుతుంది. రేగు చెట్టులా ఇది కూడా ఆకులు రాల్చుతుంది. పండ్లు తెల్లగా ఉండి, అడుగు భాగాన కొద్ది నాటి కాషాయం రంగు ఉంటుంది. పండ్లు తెల్లగా ఉన్నందున దీనికి చెంచులు 'తెల్ల పరిగె' లేక ఆనె పరిగె అని పిలుస్తారు. థాయిలాండ్‌లో దీని ఉనికి ఎక్కువగా ఉంది. ఇండియా, చైనా, మయన్మార్, నేపాల్, పాకిస్తాన్, శ్రీలంక, బాంగ్లాదేశ్ తదితర దేశాల్లోని ఉష్ణ మండల అడవుల్లో పెరుగుతుంటాయి. భారతదేశంలో మాత్రం ఉత్తరప్రదేశ్, బీహార్, వెస్ట్ బెంగాల్, అస్సాం, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అండమాన్--నికోబార్ దీవుల్లో ఈ చెట్లు ఉన్నాయి. తెలంగాణలోని నల్లమల అడవులలో అక్కడక్కడా ఉన్నాయి. ముఖ్యంగా మల్లాపూర్, కుడిచింత బయలు మొదలగు ప్రాంతాలలో

### తెల్ల పరిగెను

చెంచులు, ఇతరులు అనేక రోగాలను నయం చేయటానికి వాడుతారు. ముఖ్యంగా విరేచనాలు, అల్సర్లు, చర్మ వ్యాధులు, దగ్గు, రక్తపోటు మొదలైన వాటికి వాడతారు. ఈ పండులో ఉన్న ఔషధ, పోషక గుణాలు ఉన్నందు వల్ల పోషక లోపాలను కొంతవరకు అరికట్టవచ్చు. ఆ పండ్లలో కూడా ఇతర పంటల్లో మాదిరిగానే చక్కెర, కొవ్వు, పీచు మొదలైన పదార్థాలు ఉంటాయి. పోషకాల విశ్లేషణ ఈ పట్టికలో పొందుపరిచాం...

పండ్లు: మార్చ్ - ఏప్రిల్ నెలలోకాస్తాయి. 5-7 మీటర్ల ఎత్తు పెరుగుతుంది

# మొక్కజొన్న చొప్పతో జెట్ ఇంధనం!

మొక్కజొన్న కంకుల్ని కోసిన తర్వాత మిగిలే ఎండు చొప్పతో జెట్ విమానాలను నడిపే ఖరీదైన ఇంధనాన్ని రూపొందించడం ద్వారా ఖర్చు తగ్గించుకోవటంతో పాటు పర్యావరణ కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు. పశ్చమాసియా యుద్ధం ?ర?రంభమైన తర్వాత విమానయాన ఇంధనం ధర రెట్టింపైంది. విమానయాన సంస్థలు పెట్రోలియంకు ప్రత్యామ్నాయాలను కనుగొని, తమ ఉద్గారాలను తగ్గించుకోవాలని చూస్తున్నాయి. మొక్కజొన్న పంట వ్యర్థాలను ఇంధనంగా మార్చడం దీనికి ఒక గొప్ప ఆరంభం కానుంది. ప్రతి పంట కోత కాలం తర్వాత అమెరికాలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా మొక్కజొన్న పొలాలు ఎండిన చొప్ప, ఆకులతో నిండి?ోతాయి. మొక్కజొన్న కంకులను సేకరించిన తర్వాత మిగిలి?ోయే వ్యర్థాలు ఇవి. కొంతమంది రైతులు ఈ చొప్పను జంతువులకు మేతగా వేస్తారు లేదా పంటల మధ్యన ఆచ్ఛాదనగా లేదా సహజ కం?ోస్టు ఎరువుగా తయారు చేసి భూసారాన్ని పెంచటానికి ఉపయోగిస్తారు. కానీ, అమెరికా వంటి దేశాల్లో మొక్కజొన్న వ్యర్థాల్లో చాలా భాగం సరిగ్గా ఉపయోగపడకుండానే మిగిలిపోతోంది. వరల్డ్ రిసోర్స్ ఇన్‌స్టిట్యూట్ (డబ్ల్యూఆర్ఐ) తాజా పరిశోధన ప్రకారం.. విమానయాన రంగంలో ఉద్గారాలను తగ్గించటం అత్యంత క్లిష్టతరమైన పని. అయితే, మొక్కజొన్న వ్యర్థాలను ఈ పని కోసం సమర్థవంతంగా ఉపయోగించుకోవచ్చని తేలింది. మొక్కజొన్న చొప్ప నుంచి జెట్ ఇంధనాన్ని తయారు చేయటం ద్వారా ఈ ఇంధనానికి పెరుగుతున్న డిమాండ్‌ను వాతావరణ మార్పులకు దోహదపడకుండా తీర్చవచ్చు. ఇరాన్‌పై యుద్ధం కారణంగా హోర్ముజ్ జలసంధి మూసివేతతో ముడి చమురుతో తయారయ్యే సాంప్రదాయ జెట్ ఇంధనం ధర ప్రపంచవ్యాప్తంగా ఇటీవల రెట్టింపు అయ్యింది. కానీ, ప్రపంచ ఉద్గారాల్లో 2.4% కాలుష్యానికి కారణమవుతున్న పెట్రోలియం జెట్ ఇంధనానికి ప్రత్యామ్నాయాలను అభివృద్ధి చేసే కృషి ఈ యుద్ధానికి ముందే మొదలైంది. విమాన ప్రయాణానికి డిమాండ్ పెరిగేకొద్దీ, 2050 నాటికి ఈ ఇంధన కాలుష్యం మూడు రెట్లు పెరుగుతుందని అంచనా.

### చొప్పతో 10% జెట్ ఇంధనం

మొక్కజొన్న చొప్ప వ్యర్థాలతో జెట్ ఇంధనం తయారీ ప్రక్రియ మనుషులకూ, పర్యావరణానికీ కూడా మేలు చేసే ఒక మెరుగైన ప్రత్యామ్నాయం అని డబ్ల్యూఆర్ఐ పరిశోధనలో తేలింది. నేల ఆరోగ్యాన్ని కాపాడటానికి పొలాల్లోనే వదిలివేయాల్సిన భాగాన్ని మినహాయించిన తర్వాత, అమెరికాలో ప్రతి సంవత్సరం 9 కోట్ల టన్నుల మొక్కజొన్న చొప్ప అందుబాటులో ఉంటుందని అంచనా. ఇది 300 కోట్ల గ్యాలన్ల నిజమైన సుస్థిర ఇంధనాన్ని ఉత్పత్తి చేయడానికి సరిపోతుంది. ఈ మొత్తం అమెరికా వైమానిక ఇంధన కాలుష్యాన్ని 75% తగ్గింపునకు దోహదపడుతుంది. అంతేకాకుండా, అమెరికా జెట్ ఇంధన అవసరతను 10 శాతం వరకూ తీరుస్తుంది. ప్రస్తుతం అమెరికాలో మొక్కజొన్న ఇథనాల్‌ను జెట్ ఇంధనంగా మార్చుతున్నారు. ఈ పనికి స్వస్తి చెప్పటం ద్వారా ఆహార ధాన్యాలను ఇంధనానికి వాడటం మానుకోవచ్చు. దీని వలన కలిగే ప్రయోజనం కేవలం వాతావరణానికి మాత్రమే పరిమితం కాదు. మొక్కజొన్న చొప్ప ఇంధనోత్పత్తి అనేక ఉద్యోగాలను, ఇతర ఆర్థిక ప్రయోజనాలను సృష్టించగలదని నిపుణులు చెబుతున్నారు. డబ్ల్యూఆర్ఐ పరిశోధన ప్రకారం, సంవత్సరానికి 300 కోట్ల గ్యాలన్ల మొక్కజొన్న చొప్పతో వైమానిక ఇంధనం ఉత్పత్తిలో పెట్టుబడి పెట్టడం వల్ల 99 వేల నుంచి 2.14 లక్షల ఉద్యోగాలు సృష్టించవచ్చు. సంబంధిత ఆర్థిక కార్యకలా?ిలు వేలాది కోట్ల డాలర్ల పన్ను రాబడి అదనంగా చేకూరుతుందని అంచనా.

### ప్రాథమిక దశలో పరిశోధనలు

మొక్కజొన్న చొప్పను జెట్ ఇంధనంగా మార్చే సాంకేతికతలపై పరిశోధనలు ఇంకా ప్రాథమిక దశలో ఉన్నాయి. సాంప్రదాయ జెట్ ఇంధనాలతో ధరల పరంగా ఈ ప్రత్యామ్నాయ ఇంధనం ఇంతకుముందు వరకు ?ోటీపడలేక?ోవడం కూడా ఇందుకు ఓ కారణం. కానీ ఇరాన్‌పై యుద్ధం వంటి భౌగోళిక రాజకీయ సంఘర్షణల కారణంగా సాంప్రదాయ ఇంధన ధరలు భారీగా పెరగడంతో ఈ అంతరం తగ్గుతోంది. దీనివల్ల కొత్త రకాల విమానయాన ఇంధనోత్పత్తి రంగం పెట్టుబడిదారులకు, విమానయాన సంస్థలకు మరింత ఆకర్షణీయంగా మారుతోంది. పరిశోధన, అభివృద్ధికి విధానపరమైన మద్దతు, విస్తరణ ప్రోత్సాహకాలు లేకుండా మొక్కజొన్న చొప్పతో ఇంధనం ఉత్పత్తి సాంకేతికతల అభివృద్ధి యజ్ఞం నెరవేరదు. డబ్ల్యూఆర్ఐ పరిశోధన ప్రకారం, అన్ని సమస్యలకు ఒకే పరిష్కారంగా పనిచేసే సాంకేతికత అంటూ ఏదీ లేదు. దానికి బదులుగా, ఏ సాంకేతికతలకు అత్యధిక సామర్థ్యం ఉందో అర్థం చేసుకోవడానికి, విభిన్న రకాల సాంకేతికతల పరిశోధన, అభివృద్ధికి విధానాల మద్దతు ఇవ్వాలి. మొక్కజొన్న చొప్ప అమెరికాలో అత్యంత సమృద్ధిగా లభించే వ్యవసాయ వ్యర్థం. చొప్ప ఆధారిత విమానయాన ఇంధనోత్పత్తి పరిశ్రమ మన ఇంధన భద్రతకు దోహదపడటంతో పాటు, విమానయాన ఉద్గారాలను తగ్గించి, మొక్కజొన్న ఆధారిత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చెయ్యగలదని నిపుణులు భావిస్తున్నారు.



శ్రీ వార్త
జాతీయ తెలుగు దినపత్రిక
కొత్త ఆలోచన.. కొత్త వార్త
బుధవారం - 23 - సెప్టెంబర్ - 2026

# 'విటమిన్ సి ' రామ రక్ష

శక్తిమంతమైన సూక్ష్మపోషకాల్లో విటమిన్ సి ఒకటి. ఇది శరీరంలో రకరకాల పనుల్లో పాలు పంచుకుంటుంది. చర్మం, కండర బంధనాలు, రక్తనాళాలు ఆరోగ్యంగా ఉండటానికి అత్యవసరమైన కొలాజెన్ ప్రొటీన్ తయారీ.. గాయాలు, గాయాలతో తలెత్తే మచ్చలు మానటం.. ఎముకలు, మృదులాస్థి, దంతాల బలోపేతం.. శాకాహారం నుంచి ఐరన్ శోషణ వంటివన్నీ దీని చలవే. ఇంతటి మహా పోషకం కాబట్టే ఆరోగ్య సంరక్షణలో దీనికి అంత ప్రాధాన్యం. దీనిపై అపోహలకూ కొదవలేదు. మాత్రల రూపంలో పెద్దమొత్తంలో తీసుకోవాలని భావించేవారు ఎందరో. ఇందులో నిజమెంత? మన శరీరం విటమిన్ సి తయారు చేసుకోలేదు. ఆహారం ద్వారానే తీసుకోవాల్సి ఉంటుంది. రోజుకు ఎంత అవసరమనేది వయసు, లింగ భేదం, జీవిత దశలను బట్టి ఆధారపడి ఉంటుంది. వ్యక్తుల ఆరోగ్య పరిస్థితులు, జీవనశైలి వంటి వాటిని బట్టి కొందరికి ఎక్కువ, తక్కువ అవసరమవ్వచ్చు. పెద్దవారిలో (19 ఏళ్లు పైబడిన) మగవారికి 90 ఎంజీ, ఆడవారికి 75 ఎంజీ, గర్భిణులకు 85 ఎంజీ, పాలిచ్చే తల్లులకు 120 ఎంజీ అవసరం. (పొగతాగేవారైతే మామూలు వాళ్ల కన్నా 35 ఎంజీ అదనంగా తీసుకోవాలి)

### ఇలా మేలు చేస్తుంది

సహజ రక్షణ వ్యవస్థలను మెరుగు పరచటం ద్వారా రోగనిరోధక వ్యవస్థ బలోపేతం కావటానికి.. అది సక్రమంగా, సమర్థంగా పనిచేయటంలో విటమిన్ సి కీలక పాత్ర పోషిస్తుంది. నాడీ కణాల మధ్య సమాచార ప్రసారానికి తోడ్పడే సమాచార వాహకాల తయారీకీ సాయం చేస్తుంది. కొందరికి వయసు మీద పడుతున్నకొద్దీ కంట్లోని మాక్యులా క్షీణిస్తుంటుంది (ఏఎండీ). ఆహార రూపంలో విటమిన్ సి తీసుంటే ఇది ముదిరే వేగం తగ్గుతున్నట్టు తేలింది. పెద్దమొత్తంలో విటమిన్ సితో శుక్లాల ముప్పు తగ్గుతున్నట్టు బయటపడింది గానీ మాత్రలతో మిశ్రమ ఫలితాలే కనిపించాయి. విటమిన్ సి అత్యంత శక్తిమంతమైన యాంటీఆక్సిడెంట్ కూడా. విచ్చలవిడిగా సంచరిస్తూ కణాలు, కణజాలాలను దెబ్బతీసే విశృంఖల కణాలనూ నిలువరిస్తుంది. ఇలా క్యాన్సర్ల ముప్పు తగ్గటానికీ తోడ్పడుతుంది. అలాగని మాత్రలు వేసుకుంటే చాలనుకుంటున్నారేమో. ఒక్క విటమిన్ సి మాత్రలతో అంత ఉపయోగమేమీ ఉండదు.

### అతిగా తీసుకోవద్దు

సాధారణంగా విటమిన్ సి సురక్షితమైందే. కానీ అతిగా.. అంటే రోజుకు 2,000 ఎంజీ కన్నా ఎక్కువగా తీసుకుంటే శరీరం శోషించుకోలేదు. ఫలితంగా విరేచనాలు, వికారం, కడుపు నొప్పి వంటి దుష్ప్రభావాలు తలెత్తొచ్చు. అరుదుగా.. ముఖ్యంగా కిడ్నీ జబ్బులతో బాధపడేవారికి కిడ్నీ రాళ్లు ఏర్పడొచ్చు. గర్భిణులు మరీ ఎక్కువగా తీసుకుంటే పుట్టిన తర్వాత పిల్లల్లో విటమిన్ సి మోతాదుల మీద ప్రభావం చూపొచ్చు.

### అపోహలు వద్దు

విటమిన్ సి జలుబును నివారిస్తుందని, ఒకవేళ జలుబైనా త్వరగా తగ్గేలా చేస్తుందని చాలామంది భావిస్తుంటారు. కానీ ఇదేమంత నిజం కాదని




పరిశోధనలు సూచిస్తున్నాయి. తరచూ విటమిన్ సి తీసుకోవటం వల్ల జలుబు వచ్చే అవకాశాలు తగ్గుతున్న దాఖలాలు కనిపించలేదు. జలుబుతో బాధపడే రోజులను, తీవ్రతను కొంతవరకు తగ్గిస్తున్నట్టు కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. అందువల్ల జలుబు నివారణకు ప్రత్యేకించి విటమిన్ సి మాత్రలు వాడాల్సిన పనేమీ లేదు. ఆహారం ద్వారా తగినంత లభించేలా చూసుకుంటే చాలు. అధిక రక్తపోటు, గుండెజబ్బును విటమిన్ సి తగ్గిస్తుందనేది మరికొందరి నమ్మకం. విటమిన్ సి, గుండె ఆరోగ్యం మధ్య సంబంధం ఉంటున్నట్టు స్పష్టంగా బయటపడలేదు. దీన్ని పెద్దమొత్తంలో.. ముఖ్యంగా పండ్లు, కూరగాయల ద్వారా తీసుకుంటే గుండె జబ్బు, పక్షవాతం ముప్పు తగ్గుతున్నట్టు కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. విటమిన్ సిలోని యాంటీఆక్సిడెంట్ గుణాలే దీనికి కారణం. అయితే గుండెజబ్బు తగ్గటం, నివారణలో విటమిన్ సి మాత్రలతో పెద్దగా ప్రయోజనాలు కనిపించటం లేదని ప్రయోగ పరీక్షలు చెబుతున్నాయి.

### వీటిల్లో దండిగా

గోబీపువ్వు, బ్రోకలీ, పచ్చి మిరప, క్యాప్సికం, క్యాబేజీ, బంగాళాదుంప, చిలగడ దుంప, టమోటా, పాలకూర, నిమ్మకాయ, ఉసిరి వంటి వాటిల్లో విటమిన్ సి దండిగా ఉంటుంది. పండ్ల విషయానికి వస్తే బత్తాయి, నారింజ, జామ, మామిడి, బొప్పాయి, పుచ్చకాయ, కివీ వంటి వాటిల్లో బాగా లభిస్తుంది. కూరగాయలను వండితే.. ముఖ్యంగా నీటిలో మరిగిస్తే విటమిన్ సి మోతాదులు తగ్గుతాయి. అందువల్ల ఆవిరి మీద గానీ మైక్రోవేవ్ ఓవెన్‌లో గానీ ఉడికించటం మంచిది. మరీ ఎక్కువకాలం నిల్వ ఉంచినా, వెలుతురు సోకినా విటమిన్ సి క్షీణించే అవకాశముంది.

# ఈ షాట్ తాగితే చాలు.. గుండె అర్టెరీ బ్లాక్ అయ్యే ఛాన్సే లేదు..!



అర్టెరీ బ్లాక్ అవ్వడం వల్ల గుండెపోటు సమస్యలు వచ్చి ప్రాణాలు పోతున్నాయి. ఈ మధ్య కాలంలో వయసుతో సంబంధం లేకుండా గుండెపోటు సమస్యలు వస్తూనే ఉన్నాయి. ప్రధానంగా అర్టెరీ బ్లాక్ అనేది మనకు ముందుగా తెలియకుండా ఉంటుంది. ఒకేసారి హఠాత్తుగా సంభవించడంతో ప్రాణాలు పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అయితే గుండె ప్రమాదాలు రాకుండా ఉండటానికి మన డైట్ లో కొన్ని మార్పులు చేసుకోవాలి. ఉసిరిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది అర్టెరీ గోడలు డ్యామేజ్ కాకుండా కాపాడుతుంది. పసుపులో ఉండే కర్క్యూమీన్ నొప్పుల సమస్యలను తగ్గించి రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే రెండిటిని కలిపి తీసుకోవడం వల్ల మంచి ఫలితాలు లభిస్తాయి



### కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది..

ఉసిరి పసుపు కలిపిన షాట్ తీసుకోవటం వల్ల మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గిపోయి మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. తద్వారా అర్టెరీ బ్లాక్ కాకుండా ఉంటుంది. ట్రై గ్లైజరైడ్స్ స్థాయిలను తగ్గిస్తుంది. పసుపు మంట సమస్యను తగ్గించేస్తుంది. రక్త సరఫరాను కూడా మెరుగు చేస్తుంది. ఈ షాట్ తీసుకోవడం వల్ల బిపి అదుపులో ఉండి రక్తం గడ్డకట్టకుండా కాపాడుతుంది. స్ట్రెస్ మంచి ఆహారం తీసుకోకపోవడం వల్ల ఆ రక్తనాళాలు నీరసించిపోతాయి. అయితే ఉసిరిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ పసుపులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరి గుణాలు కలిపి ఇవి ఎండోటేలియల్ పనితీరును కూడా మెరుగు చేస్తుంది. పసుపులో ఉండే కర్కుమీన్ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కలిగి ఉంటుంది. ఇది నరాల పనితీరును మెరుగు చేస్తుంది. రక్తనాళాలను ఉపశమనం కలిగించే గుణం కలిగి ఉంటుంది.రక్తనాళాలు ఉపశమనం కలిగించడానికి నైట్రిక్ ఆక్సైడ్ ఎంతో ముఖ్యం ఇది రక్త సరఫరాను కూడా మెరుగు చేస్తుంది. కొన్ని నివేదికల ప్రకారం ఉసిరిలో నైట్రిక్ ఆక్సైడ్ స్థాయిలు పెంచే గుణం ఉంది. పసుపు నైట్రిక్ ఆక్సైడ్ విడిపోకుండా కాపాడుతుంది. ఈ రెండు కలిపి బ్లడ్ ప్రెషర్ ని అదుపులో ఉంచుతాయి అయితే ఆక్సిటీవ్స్ స్ట్రెస్ రాకుండా కాపాడుకోవాలి. ప్రధానంగా కాలుష్యం, ప్రాసెస్ చేసిన ఆహారాలు తీసుకోవటం వల్ల ఫ్రీ రాడికల్ డామేజ్ అవుతుంది. దీంతో పాటుగా వ్యవస్థపై బలమైన ప్రభావం పడుతుంది. ఉసిరి, పసుపు తీసుకోవడం వల్ల ఇది మన గుండెకు ఒక షీల్డ్ ఇలా పనిచేస్తుంది. అర్టెరీ బ్లాక్ కాకుండా కాపాడుతుంది.

# పచ్చి బొప్పాయితో ఈ ప్రాణాంతక వ్యాధికి చెక్ పెట్టొచ్చు తెలుసా?

సాధారణంగా మనం పండిన బొప్పాయి తింటాం. అయితే పచ్చి బొప్పాయితో కూడా బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. దీన్ని సలాడ్ రూపంలో తీసుకోవచ్చు. పచ్చి బొప్పాయి తీసుకోవడం వల్ల ప్లేట్‌లెట్స్ స్థాయిలు హఠాత్తుగా పెరుగుతాయి. తద్వారా డెంగీ, మలేరియా త్వరగా తగ్గిపోతుంది. పచ్చి బొప్పాయిలో ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో విటమిన్ ఏ, విటమిన్ సి, ఇమ్యూనిటీ వ్యవస్థను బలపరుస్తుంది. తద్వారా సీజనల్ జబ్బుల నుంచి బయట పడేస్తుంది. ఇందులో పొటాషియం, ఫోలేట్ కూడా ఉంటుంది. పచ్చి బొప్పాయి మంచి ఎలక్ట్రో లైట్ ని కూడా సమతులం చేస్తుంది. బొప్పాయిలో పప్పెయిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. దీంట్లో ఇది ప్రోటీన్ విడగొట్టడంలో సహాయం చేస్తుంది. జీర్ణ ఆరోగ్యానికి సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన పేగు కదలికలకు తోడ్పడుతుంది. అంతేకాదు పచ్చి బొప్పాయిలో ఎక్కువ శాతం ఫైబర్ ఉండటం వల్ల బరువు నిర్వహణలో ఉంటుంది. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కూడా ఉండటం వల్ల ప్రాణాంతక ఆరోగ్య సమస్యల నుంచి బయటపడతారు.

### జీర్ణ ఆరోగ్యం..

పచ్చి బొప్పాయిలో జీర్ణ ఆరోగ్యానికి సహాయపడే ఎంజైమ్ ఉంటుంది. దీని పప్పెయిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఆహారాన్ని విడగొట్టడంలో కీలక పాత్ర పోషిస్తుంది. తద్వారా జీర్ణ ఆరోగ్యానికి సహాయపడుతుంది. అంతేకాదు పచ్చి బొప్పాయిని చాలా రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన పేగు కదలికలకు సహాయపడుతుంది. ఇందులోని ఫైబర్ దీర్ఘకాలిక మలబద్ధక సమస్యకు చక్కని రెమిడీ.

### బరువు నిర్వహణ..

మీరు బరువు తగ్గాలనుకుంటే పచ్చి బొప్పాయిని సలాడ్ రూపంలో తీసుకోండి. ఇందులో క్యాలరీలు, తక్కువ ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి కడుపు నిండిన అనుభూతి ఎక్కువ సమయం పాటు కలుగుతుంది. తద్వారా అతిగా తినకుండా ఉంటారు. పచ్చి బొప్పాయి సలాడ్ లేకపోతే సైడ్ డిష్ లో కూడా తినవచ్చు.



### యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ..

పచ్చి బొప్పాయిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇందులో ప్రధానంగా విటమిన్ సి ఫ్లేవనాయిడ్స్ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది మంట సమస్యను తగ్గిస్తుంది. ప్రాణాంతక ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉంటుంది. ఈ పచ్చి బొప్పాయి రెగ్యులర్ గా తినడం వల్ల గుండె ఆరోగ్యంతో పాటు ఆర్థరైటీస్ సమస్యలు కూడా మంచి రెమిడీ.

### చర్మ ఆరోగ్యం..

పచ్చి బొప్పాయిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. దీంతో చర్మ సాగే గుణం అందిస్తుంది. త్వరగా వృద్ధాప్య ఛాయలు ముఖంపై కనిపించవు. యాంటీ ఆక్సిడెంట్లు కలిగి ఉండటం వల్ల ఆక్సిడేటీవ్ స్ట్రెస్ నుంచి స్కిన్ డ్యామేజ్ కాకుండా కాపాడుతుంది. పచ్చి బొప్పాయి సలాడ్ రూపంలో తీసుకుంటే చర్మం ఆరోగ్యంగా మెరుస్తూ ఉంటుంది. పచ్చి బొప్పాయిని జ్యూస్ రూపంలో తినవచ్చు. నేరుగా తినలేని వారు సలాడ్ రూపంలో తీసుకోవచ్చు. ఈ పచ్చి బొప్పాయి అని సులభంగా తయారు చేసుకోవచ్చు. ఒక పచ్చి బొప్పాయి ముక్క తీసుకొని అందులో టమాటాలు, క్యారెట్, బీన్స్ ఏదైనా సాస్, నిమ్మరసం పిండుకొని కాస్త చక్కెర వేసుకొని తీసుకోవాలి. ఇది రుచికరంగా ఉండటం మాత్రమే కాదు ఆరోగ్యకరం కూడా.



# మధుమేహం ఉన్నవారు చికెన్ తింటే మంచిదా?

మధుమేహం ఉన్నవారు చికెన్ తింటే మంచిదా?మధుమేహం ఉన్నవారు ఆహారం విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలి. జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ముఖ్యమైన అంశం. ఎలాంటి ఆహారం తీసుకోవాలి..? ఎలాంటివి తీసుకోవద్దు అన్నదానిపై వారు ప్రత్యేక అవగాహన కలిగి ఉండటం చాలా ముఖ్యమంటున్నారు వైద్య నిపుణులు. మీరు దయాబెటిస్‌తో బాధపడుతున్నట్లయితే, మీరు చికెన్ తినాలా అని మీరు ఆలోచిస్తూ ఉండవచ్చు. అన్నింటికంటే మధుమేహ వ్యాధిగ్రస్తులు తరచుగా కొన్ని రకాల మాంసాన్ని తీసుకోకుండా ఉండాలని వైద్యులు సలహా ఇస్తారు. కానీ చికెన్ రెడ్ మీట్ కాదు కాబట్టి తినడం సురక్షితమని వైద్యులు సలహాలు ఇస్తున్నారు. మీరు దీన్ని ఎలా సిద్ధం చేస్తారనే దానిపై ఆధారపడి ఉంటుంది. మీరు డయాబెటిస్ డైట్‌లో భాగంగా చికెన్‌ని ఎలా, ఎందుకు తినవచ్చో తెలుసుకోండి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు చికెన్ ఎలా ఉపయోగపడుతుంది.




తెలుసుకోవలసిన ముఖ్య అంశాలు చికెన్‌లో లీన్ ప్రోటీన్ ఉంటుంది. ఇది ఆరోగ్యానికి మంచిదని భావిస్తారు. చికెన్ మీ ఆకలిని అరికట్టడంలో సంతృప్తిని ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. సరైన పద్ధతిలో ఉడికించినప్పుడు చికెన్ మీ రక్తంలో చక్కెర స్థాయిలు చాలా వేగంగా పెరగకుండా ఉంచడంలో మీకు సహాయపడుతుంది. చికెన్‌లో కొన్ని విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇవి అదనపు ప్రయోజనాలను అందిస్తాయి. ఇది బరువు నిర్వహణకు కూడా మద్దతు ఇస్తుంది. ఇది తరచుగా మధుమేహంతో ముడిపడి ఉన్న సమస్య.

# డెంగ్యూ, మలేరియాలకు దివ్యౌషధం ఈ ఆకు..



లైఫ్ : శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్‌ను తొలగించడానికి లేదా రక్తాన్ని శుద్ధి చేయడంలో అద్భుతంగా పనిచేస్తుంది. అంతేకాదు అనేక వ్యాధులను నయం చేయడంలో కీలక పాత్రపోషిస్తుంది. ఇంతకీ ఏమిటి ఆ ఆకు అంటే..? తిప్పతీగ ఆకు.. అవును.. తిప్పతీగ ఆకు తీసుకోవడం వల్ల ఎన్నో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు.. అవేంటంటే..? తిప్పతీగ ఆకు.. దీనిని ఇంగ్లిష్ లో గిలోయ్ అంటారు. ఇది శరీరం రోగనిరోధక శక్తిని పెంచడంలో చాలా ప్రభావవంతంగా పరిగణిస్తారు. ముఖ్యంగా ఈ ఆకు డెంగ్యూ, మలేరియా, స్వైన్ ఫ్లూ మొదలైన వాటికి చాలాబాగా పనిచేస్తుంది. పచ్చి ఆకు తోపాటు, క్యాప్సూల్స్, జ్యూస్, పౌడర్ అన్నీ నేడు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడంలోనూ, మధుమేహం లేదా ఆర్థరైటిస్ నుంచి బయటపడటానికి ఎంతో బాగా పనిచేస్తుందని పలు పరిశోధనలు వెల్లడించాయి.

### మధుమేహం..

మధుమేహం విషయంలో కూడా తిప్పతీగ ఆకులు, కాండం లేదా వేరుతో కషాయాలను తయారు చేసుకుని తాగడం ద్వారా, రక్తంలో చక్కెర స్థాయిని అద్భుతమైన రీతిలో నియంత్రిస్తుందని చెబుతున్నారు. అంతేకాకుండా, అసాధారణమైన ఇన్సులిన్ స్థాయిలను నియంత్రించడంలో కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

### ఆర్థరైటిస్ నొప్పి నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి..

ఆర్థరైటిస్‌లో తిప్పతీగ ఒక వరంలా పనిచేస్తుంది. రోజువారీ ఆహారంలో దీనిని చేర్చుకోవడం ద్వారా కీళ్ల నొప్పుల సమస్యను కూడా



తగ్గించుకోవచ్చు. ఇందుకోసం ఎండబెట్టి పొడి చేసి రాత్రి వేడి పాలతో తాగి నిద్రిస్తే.. ఇది మీ నిద్రను మెరుగుపరచడమే కాకుండా కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుంది.

జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది..

రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడంలో తిప్పతీగకు పోటీ లేదు. దీనిని తీసుకోవడం ద్వారా గ్యాస్, అసిడిటీ , మలబద్ధకం వంటి సమస్యలు రాకుండాచేస్తుంది. ప్రతి రోజూ ఉదయం ఖాళీ కడుపుతో తిప్పతీగ ఆకుల రసం తీసుకోవడం వల్ల జీర్ణశక్తికి అపారమైన ప్రయోజనాలు లభిస్తాయి.

### ఒత్తిడికి..

తిప్పతీగ తీసుకోవడం వల్ల శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్ తొలగిపోతాయి. అంతేకాదు ఇది ఒత్తిడిని తగ్గించడంలో చాలా సహాయపడుతుంది. టాక్సిన్స్ తొలగిపోయిన తర్వాత, మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగితుంది. ఇలాంటి కచ్చితమైన ఆరోగ్య సమాచారాన్ని అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు అందించే మరిన్ని విషయాలను మీరు తెలుసుకోవాలంటే సాక్షి లైఫ్ ను ఫాలో అవ్వండి..

## డ్రాగన్ పండులో ఉండే మ్యాజిక్ తెలిస్తే
# నమ్మలేనిఆరోగ్య ప్రయోజనాలు



డ్రాగన్ పండు చూడటానికి పింకు రంగులో కనిపిస్తుంది. ప్రస్తుతం మన దేశంలో కూడా విపరీతంగా వినియోగిస్తున్నారు. ప్రధానంగా యూఎస్, కరేబియన్, ఆస్ట్రేలియా, వియత్నం, థాయిలాండ్, మలేషియా దేశంలో ఇది పండుతుంది. డ్రాగన్ ఫ్రూట్ మన డైట్ లో చేర్చుకోవడం వల్ల ఆరోగ్యకరమైన పేగు కదలికలకు సహాయపడుతుంది. అంతేకాదు ఇమ్యూనిటీ కూడా బూస్ట్ ఇస్తుంది. రెగ్యులర్గా మన డైట్ డ్రాగన్ చేర్చుకోవడం వల్ల చర్మ ఆరోగ్యం కూడా బాగుంటుంది. డ్రాగన్ ఫ్రూట్ తింటే ఇమ్యూనిటీ లెవెల్స్ కూడా పెరుగుతాయి. అంతే కాదు రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. ఇది చర్మ ఆరోగ్యానికి సహాయం ఉత్పత్తికి తోడ్పడుతుంది. డ్రాగన్ పండులో ఉండే యాంటీ ఆక్సిడెంట్సు, బెటాలైన్, ఫెనోలిక్ కాంపౌండ్, విటమిన్ సి డ్రాగన్ ఫ్రూట్ ఫ్రీ ర్యాడికల్ డ్యామేజ్ కాకుండా కాపాడుతుంది. ఇది ఆక్సిడేటివ్ స్ట్రెస్ నివారించి సెల్ డ్యామేజ్ కాకుండా ఇది సహాయపడుతుంది. ప్రాణాంతక గుండె, కాన్సర్ సమస్యలు రాకుండా ఇది కాపాడుతుంది. డ్రాగన్ పండులో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది మంచి ఆరోగ్య కరమైన పేగు బ్యాక్టిరియా సహాయపడుతుంది. కొన్ని నివేదికల ప్రకారం డ్రాగన్ పండు తీసుకోవడం వల్ల కడుపు సమస్యలు తగ్గిపోతాయి. డ్రాగన్ పండు ఇమ్యూనిటీ పోస్టు ఇస్తుంది. తద్వారా సీజనల్ జబ్బులు రాకుండా ఉంటాయి. హానికర బ్యాక్టీరియా పెరగకుండా ఫంగల్ పెరుగుదలకు నివారిణిగా ఇది పనిచేస్తుంది. ఇది ఇమ్యూనిటీని బూస్ట్ చేయడం వల్ల సీజనల్ జబ్బులు బారిన పడకుండా ఉంటారు. అంతేకాదు డ్రాగన్ పండులో క్యాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇందులోనే మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. మంట నొప్పుల సమస్య కూడా రాదు.

EDITOR, Printed, Published and Owned by KOTLAPALLI FOUZIYAPrinted at Mis FOUZIYAPUBLICATIONS,H.NO:5-1-2/14-1,SREEKANTAPURAM,HINDUPUR,SRI SATYA SAI,ANANTHAUR,ANDHPRADESH-515201.Cell7668886666Printing Press: FOUZIYAPUBLICATIONS,H.NO:5-1-2/14-1,LAKSHMIPURAM,HINDUPUR,SRI SATYASAI,ANAN THAUR, ANDHPRADESH- 515201.RNI Regd No APTEL/26/A0016

## కేరళకు రుతుపవనాలు !



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా భానుడి భగభగలకు, తీవ్రమైన ఎండలతో అల్లాడుతున్న ప్రజలకు భారత వాతావరణ శాఖ (ఐఎండి)చల్లని కబురు అందించింది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందస్తుగానే దేశాన్ని పలకరించనున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది. మే 26వ తేదీన రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. సాధారణంగా ప్రతి ఏటా జూన్ 1వ తేదీన రుతుపవనాలు కేరళలోకి ప్రవేశిస్తాయి. అయితే ఈసారి అంతకంటే ముందే, అంటే మే 26నే ఇవి రానున్నట్లు వాతావరణ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. అయితే ఈ అంచనాకు నాలుగు రోజులు ముందు లేదా వెనుక (మే 22 నుంచి మే 30 మధ్య) రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు తెలిపారు. కేరళలో ప్రవేశించిన అనంతరం ఇవి క్రమంగా ఉత్తరం వైపుగా కదులుతూ దేశవ్యాప్తంగా విస్తరిస్తాయి. దీంతో దేశంలో జూన్ నుంచి సెప్టెంబర్ వరకు కొనసాగే నైరుతి రుతుపవనాల (వర్షాకాలం) సీజన్ ప్రారంభమౌతుంది. గతేడాది మే 24న రుతుపవనాలు ప్రారంభమైన సంగతి తెలిసిందే.

## వచ్చే ఏడాది నుండి ఆన్ లైన్ లో నీట్ పరీక్ష



న్యూఢిల్లీ : వచ్చే ఏడాది నుండి నీట్-యుజి పరీక్షను పూర్తిగా ఆన్ లైన్ లో (కంప్యూటర్ ఆధారితంగా) నిర్వహిస్తామని విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు. నీట్-యుజి ప్రశ్నా ప్రతాల లీకేజీకి ప్రధాన కారణం ఓఎంఆర్ షీట్స్ ( ఆప్టికల్ మార్క్ రికగ్నిషన్ ) అని చెప్పుకొచ్చారు. నీట్ పరీక్షపై శుక్రవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఓఎంఆర్ షీట్స్ కారణంగానే లీకేజీ జరుగుతోందని, పారదర్శకతను నిర్ధారించడానికి, వచ్చే ఏడాది నుండి నీట్-యుజీ పరీక్షను ఆన్ లైన్ లో నిర్వహిస్తామని అన్నారు. విద్యార్థుల కష్టాన్ని ప్రభుత్వం గౌరవిస్తుందని అన్నారు. అలాగే నీట్ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ (ఎన్ టి ఎ) జూన్ 21న నిర్వహిస్తుందని అన్నారు. ఈ పరీక్షకు సంబంధించిన అవకతవకలపై సిబిఐ సమగ్ర విచారణ జరుపుతుందని అన్నారు. ఇటువంటి అవకతవకలు మరోసారి జరగనివ్వమని, విద్యార్థులు చెల్లించిన ఫీజులను వాపసు ఇస్తామని అన్నారు. మరోసారి పరీక్ష రాసే విద్యార్థులు ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని అన్నారు. విద్యార్థులు తమకు నచ్చిన పరీక్ష కేంద్రాన్ని ఎంచుకునేందుకు కూడా ఎన్ టిఎ అనుమతిస్తుందని అన్నారు. అయితే ఎన్ టి ఎను రద్దు చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే.

## అదానీ విడుదల కోసమే ప్రధాని అమెరికాతో వాణిజ్య ఒప్పందం



న్యూఢిల్లీ : బిలీయనీర్ వ్యాపారవేత్త అదానీ విడుదల కోసం బేరం కుదుర్చుకునేందుకే ప్రధాని మోడీ అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై సంతకం చేశారని లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శుక్రవారం విమర్శించారు. అదానీ లంచాన్ని దాచిపెట్టారని ఆరోపిస్తూ దాఖలైన వ్యాజ్యాన్ని పరిష్కరించుకోవడానికి అమెరికా అంగీకరించిందన్న వార్తలు వెలువడిన అనంతరం రాజీపడిన ప్రధాని మోడీ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోలేదు.. కానీ అదానీ కోసం బేరసారాలు సాగించారు అని రాహుల్ ఎక్స్ లో విమర్శించారు. భారతదేశంలోని తన కంపెనీ భారీ సౌరప్రాజెక్టును లంచం ఇచ్చి దక్కించుకునేందుకు పెట్టుబడి దారులను మోసం చేశారనే ఆరోపణలపై అదానీకి వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యాన్ని పరిష్కరించుకునేందుకు అమెరికా ప్రభుత్వం అంగీకరించిందని గురువారం ప్రచురించిన కోర్టు పత్రాల ప్రకారం తెలిసింది. ఈ నివేదికపై కాంగ్రెస్ కమ్యూనికేషన్ ప్రతినిధి జైరాం రమేష్ స్పందించారు. అమెరికా చేసిన దోపిడీకి, పూర్తిగా ఏకపక్ష భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి ప్రదాని ఎందుకు అంగీకరించారో ఇప్పుడు స్పష్టమైందని అన్నారు. జాతీయ ప్రయోజనాల కోసం కాకుండా, అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపుల మేరకు ప్రధాని 2025 మే 10న ఆపరేషన్ సింధూర్ ను ఎందుకు ఆకస్మికంగా నిలిపివేశారో కూడా స్పష్టమౌతుంది. మోదానిపై ఉన్న అవినీతి ఆరోపణలన్నింటికీ ట్రంప్ ప్రభుత్వం ఉపసంహరించుకోబోతుందని సమాచారం అని ఎక్స్ లో పేర్కొన్నారు. ప్రధాని ఇంకెంతగా రాజీపడతారని ప్రశ్నించారు. 2024 చివరలో దాఖలు చేసిన వ్యాజ్యంలో, అదానీ గ్రూప్ ఛైర్మన్ అదానీ, అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ లో డైరెక్టర్ గా ఉన్న అతని మేనల్లుడు సాగర్ అదానీ, 2020-2024 మధ్య కాలంలో, 20 ఏళ్లలో 2 బిలియన్ డాలర్ల లాభాన్ని ఆర్జించే అవకాశం ఉన్న నిబంధనలతో లాభదాయకమైన సౌర విద్యుత్ సరఫరా కాంట్రాక్టులను పొందేందుకు భారత ప్రభుత్వ అధికారులకు సుమారు 265 మిలియన్ డాలర్లు లంచాలు చెల్లించేందుకు అంగీకరించారని సెక్యూరిటీస్ అండ్ ఎక్సేంజ్ కమిషన్ ఆరోపించింది. లంచాన్ని కప్పిపుచ్చి తప్పుడు, తప్పుదారి పట్టించే ప్రకటనల ఆధారంగా, అదానీ గ్రూప్ అమెరికా సంస్థలతో సహా పలు సంస్థల నుండి 2 బిలియన్ డాలర్ల రుణాలు, బాండ్లను సమీకరించిందని వ్యాజ్యంలో పేర్కొంది.ు

## భోజ్ శాల కట్టడం ఆలయ సముదాయం



భోపాల్ : థార్ జిల్లాలోని వివాదాస్పద భోజ్ శాల/కమల్ మౌలా మసీదు కట్టడం ఆలయ సముదాయంగా మధ్యప్రదేశ్ హైకోర్టు ప్రకటించింది. భోజ్ శాల ప్రాంగణంలో ముస్లింలు శుక్రవారం ప్రార్థనలు చేసుకోవడానికి అనుమతించిన 2003 నాటి ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా (ఎఎస్ఐ) ఉత్తర్వును కూడా రద్దు చేసింది. మసీదు నిర్మాణం కోసం జిల్లాలో ప్రత్యేక భూమిని కేటాయించేందుకు ముస్లిం కమ్యూనిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని సూచించింది. భోజ్ శాలలో సంస్కృత బోధనా కేంద్రం, సరస్వతి దేవీ ఆలయం ఉన్నట్లు గుర్తించామని కోర్టు పేర్కొంది. ఆలయం నిర్వహణ కోసం కేంద్రం ఎఎస్ఐ సూచనలు తీసుకోవాలని తెలిపింది. థార్ జిల్లాలో ఎఎస్ఐ సంరక్షణలో ఉన్న కట్టడంపై వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే. హిందువులు ఈ కట్టడాన్ని సరస్వతి దేవీ ఆలయంగా పేర్కొనగా, ముస్లిం వర్గం కమల్ మౌలా మసీదుగా పిలుస్తుండగా, జైనులు మధ్యయుగపు జైన దేవాలయంగా, గురుకులంగా వాదిస్తున్నారు. భోజ్ శాల కట్టడంపై వివాదం చెలరేగిన తర్వాత, 2003 ఏప్రిల్ 7న హిందువులు ప్రతి మంగళవారం పూజలు చేసుకునేందుకు, ముస్లింలు ప్రతి శుక్రవారం నమాజ్ చేసుకునేందుకు ఎఎస్ఐ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఆ సముదాయంలో పూజలు చేసుకునే ప్రత్యేక హక్కులు తమకే కావాలని కోరుతూ ఈ ఉత్తర్వును హిందూ వర్గం హైకోర్టులో సవాలు చేసింది. ఈ ఏడాది ఏప్రిల్ 6న ఈ కేసుకు సంబంధించిన ఐదు పిటిషన్లు, ఒక రిట్ అప్పీల్ పై విచారణలను ప్రారంభించిన జస్టిస్ విజయ్ కుమార్ శుక్లా, జస్టిస్ అలోక్ అవస్థిలతో కూడిన ఇండోర్ ధర్మాసనం మే 12న తీర్పును రిజర్వ్ చేసింది. ఈ కట్టడాన్ని ఆలయంగా పేర్కొంటూ నేడు తీర్పు వెల్లడించింది.

# రాత్రిళ్లు... ఉక్కపోతే!

- హైదరాబాద్, బెంగళూరు సహా దాదాపుగా అన్ని మహానగరాలు, పట్టణాల్లో ఇదే సమస్య
- పగటి అధిక ఉష్ణోగ్రతల వేడి రాత్రికి చల్లబడక జనం ఉక్కిరి బిక్కిరి
- ఇళ్లలో తరచుగా రాత్రి సమయాల్లోనూ 32 నుంచి 36 డిగ్రీల మధ్య కొనసాగుతున్న ఉష్ణోగ్రతలు
- 2025 అక్టోబర్ నుంచి 2026 ఏప్రిల్ వరకు భారత్‌లో నిర్వహించిన క్లైమేట్ ట్రెండ్స్ అధ్యయనంలో వెల్లడి

రాత్రి సమయాల్లోనూ ఉక్కపోత, వేడి వాతావరణంతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. మండువేసవిలో సూర్యాస్తమయం తర్వాత చాలా సేపటి వరకు పడకగదులు ఉక్కపోతగానే ఉంటున్నాయి. దీంతో నిద్రకు అంతరాయం కలగడం, చిరాకు పెరగడం వంటి వాటితో మరుసటి రోజు పని, కార్యకలాపాల నిర్వహణలో ఉత్సాహం, చురుకుదనం కోల్పోయి ఉత్పాదకత కూడా ప్రభావితమవుతోంది. హైదరాబాద్, బెంగళూరు సహా దాదాపుగా అన్ని మహానగరాలు, పట్టణాల్లో ఇదే సమస్య తీవ్రరూపం దాల్చుతోంది. ఈ పరిస్థితుల్లో ఇళ్లలో రాత్రిపూట వేడిమి ఒక తీవ్రమైన సంక్షోభంగా మారుతోంది. సూర్యాస్తమయం తర్వాత ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గకపోవడం వల్ల, పగటిపూట వేడి నుంచి భౌతికంగా కోలుకోవడానికి వీలులేకుండా ఒక 'ఉష్ణ లోటు' ఏర్పడుతోంది. 2026 వివిధ అధ్యయనాలు, నివేదికల ప్రకారం చూస్తే...2026 మే నాటికి భారత్‌లో పగటి కంటే రాత్రుళ్లే వేగంగా వేడెక్కుతున్నాయని, 76% జనాభా తీవ్రమైన, మిశ్రమ వడగాలుల బారిన పడే అధిక ప్రమాదంలో ఉన్నారని వెల్లడైంది.



### ఇదీ అధ్యయనం...

2025 అక్టోబర్ నుంచి 2026 ఏప్రిల్ మధ్య ఏడు నెలల హై--రిజల్యూషన్ సెన్సార్ డేటా ఆధారంగా క్లైమేట్ ట్రెండ్స్ సంస్థ నిర్వహించిన అధ్యయనం పెరుగుతున్న వాతావరణ ముప్పును సూచిస్తోంది. ఉదయం నుంచి కాంక్రీట్ గోడలు, నేలలు నిల్వ ఉంచుకున్న ఎండ వేడిమి విడుదల కావడం వల్ల, రాత్రి 8, 9 గంటల ప్రాంతంలో ఉష్ణోగ్రతలు దాదాపు 34.7ని సెంటిగ్రేడ్‌ల గరిష్ట స్థాయికి చేరుకుంటున్నాయి. తెల్లవారుజామున కూడా, ఉష్ణోగ్రతలు 33.8ని నుంచి 34ని సెంటిగ్రేడ్‌ల మధ్యే ఉండటంతో ఇళ్లల్లోని వారికి పెద్దగా ఉపశమనం లభించడం లేదు. ది లాన్సెట్ ప్లానెటరీ హెల్త్‌లో ప్రచురితమైన ఈ పరిశోధనలో వడగాలుల సమయంలో రాత్రిపూట ఉష్ణోగ్రతలు పెరగడానికి, మరణాల రేటు పెరగడానికి మధ్య బలమైన సంబంధాలు ఉన్నాయని వెల్లడైంది. నిద్రపై జరిపిన అధ్యయనాలు ఇంకా సూచించేదేమిటంటే, ఇళ్లలో 26--28 నిసెంటిగ్రేడ్‌ల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నిద్ర నాణ్యతను గణనీయంగా దెబ్బతీస్తాయి, అయితే 30ని సెంటిగ్రేడ్‌ల మించిన ఉష్ణోగ్రతలు దీర్ఘకాలిక అసౌకర్యానికి క్రమంగా పెరిగే శారీరక ఒత్తిడికి దోహదం చేస్తాయి. తాజాగా ఇండియా హీట్ సమ్మిట్--2026 సందర్భంగా ఈ నివేదికను విడుదల చేశారు.

### పట్టణ ప్రణాళికలు.. పర్యావరణహితంగా లేకే సమస్యలు

మనదేశంలో నగరీకరణ అత్యంత వేగంగా వ్యాపిస్తుండడంతో, నగరాలు, పట్టణాలు 'కాంక్రీట్ జంగిళ్లు'గా మారాయి. హైదరాబాద్, బెంగళూరు ఇతర నగరాల్లో పట్టణ ప్రణాళికలు, పర్యావరణహితంగా లేకనే సమస్యలు తీవ్రమవుతున్నాయి. ఇప్పటివరకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలేవి కూడా నగరీకరణపై ప్రణాళికాబద్ధమైన ప్లానింగ్ విషయంలో ఎలాంటి నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేదు. అర్బనైజేషన్‌కు సంబంధించి ఒక బ్లూప్రింట్, కచి?చతమైన ప్లానింగ్, దీర్ఘకాలిక నగర సుస్థిరాభివృద్ధి, ప్రకృతి, పర్యావరణ అనుకూల 'డిజైన్ విత్ నేచర్'వంటివి, గాలి వీచే దిశ, వర్షపాతం, బహిరంగ, ఖాళీస్థలాలు, ప్రజల అవసరాలకు తగ్గట్టుగా క్రీడామైదానాలు, పార్కులు, స్కూళ్లు వంటి వాటిని అంతర్భాగం చేసి 'లేయర్డ్ ప్లానింగ్'చేయాల్సి ఉండగా అది జరగలేదు.

### అధ్యయనం ముఖ్యాంశాలు...

గత దశాబ్ద కాలంలో ఇండో--గంగా మైదానంలో తేమ స్థాయిలు 10% పెరిగాయి

దీనివల్ల ఉష్ణోగ్రత 3--5ని సెంటిగ్రేడ్లు అధికంగా ఉన్నట్టు అనిపిస్తుంది

రాత్రిపూట సహజంగా చల్లబడే ప్రక్రియను అణచివేస్తుంది

అధిక ఉష్ణోగ్రతల కారణంగా వేసవిలో దాదాపు 49% మంది ప్రజలు నిద్రపోవడానికి ఇబ్బంది పడుతున్నారు

రాత్రులు వెచ్చగా ఉన్నప్పుడు, మానవ శరీరం చల్లబడలేదు, దీనివల్ల శరీరంలో వేడి భారం పెరిగి పక్షవాతం, గుండె, మూత్రపిండాల సమస్యల ప్రమాదం పెరుగుతుంది

# త్వరలో ట్రావెల్ ట్యాక్స్.. విదేశాలకెళ్తే వాయింపే!

**నెక్స్ట్ టార్గెట్ ఫారిన్ ట్రిప్**

**ట్యాక్సులు/సెస్సులు/సర్‌చార్జీ వడ్డింపుపై దృష్టి**

**తాత్కాలికంగా ఏడాది పాటు అమలు చేసే అవకాశం**

**డాలర్లను కాపాడుకునే ప్రయత్నమే**

అంతర్జాతీయ పరిణామాలతో వేగంగా కరిగిపోతున్న విదేశీ మారక నిల్వలను (డాలర్లు) కాపాడుకోవడం కోసం 'బంగారం కొనడాన్ని తగ్గించుకోండి. పెట్రోల్ వినియోగాన్ని తగ్గించుకోండి. విదేశీ ప్రయాణాలను తగ్గించుకోండి అంటూ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. అందుకు అనుగుణంగానే ఇందులో మొదటి రెండింటినీ కట్టడి చేసేందుకు ఇప్పటికే ప్రభుత్వం చర్యలు తీసుకుంది. పసిడి కొనుగోళ్లకు కాస్త అడ్డుకట్ట వేసేందుకు బంగారంపై సుంకాలను పెంచింది. అలాగే పెట్రోల్ ధరలను తాజాగా పెంచింది. ఇక, ఇప్పుడు విదేశీ ప్రయాణాల వంతు వచ్చింది. అనవసర విదేశీ విహారయాత్రలు, పర్యటనలను తగ్గించే దిశగా ఫారిన్ ట్రావెల్‌ని మరింత ఖరీదైన వ్యవహారంగా మార్చబోతున్న సూచనలు కనిపిస్తున్నాయి. విదేశీ ప్రయాణాలపై ట్యాక్స్‌లు/సెస్సులు/సర్‌చార్జీలు వేసే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికైతే ఇంకా ఏ నిర్ణయం తీసుకోకపోయినప్పటికీ, రేపో మాపో వడ్డించడమైతే ఖాయమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తాత్కాలికంగా ఏడాది పాటు వర్తించేలా ట్యాక్స్ విధించవచ్చని భావిస్తున్నారు. విదేశీ పర్యటనలపై విధించే ట్యాక్సులు, సెస్సులు, సర్‌చార్జీల ద్వారా వచ్చే నిధులు మొత్తం కేంద్రం, రాష్ట్రాల ఉమ్మడి ఖాతాలోకి కాకుండా నేరుగా కేంద్రం ఖాతాలోకే వెళ్లొచ్చని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇలా వచ్చిన నిధులతో, క్రూడాయిల్ దిగుమతుల వ్యయాల భారాన్ని కాస్త భర్తీ చేసుకోవచ్చనే ఆలోచన ఉన్నట్లు పేర్కొన్నాయి. దీనిపై అత్యున్నత స్థాయిలో సమాలోచనలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

### 232 బిలియన్ డాలర్ల టూరిజం పరిశ్రమ..

దాదాపు 231.6 బిలియన్ డాలర్ల విలువతో భారత్ టూరిజం రంగం ప్రపంచంలోనే ఎనిమిదో స్థానంలో ఉంది. వచ్చే దశాబ్ద కాలంలో నాలుగో స్థానానికి ఎగబాకుతుందనే అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ రంగం దేశీయంగా 10 శాతం మేర ఉద్యోగాలను



కల్పిస్తోంది. పెరుగుతున్న ఆదాయాలు, వీసాల లభ్యత సులభతరం కావడం, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల ప్రభావం, డెస్టినేషన్ వెడ్డింగ్‌ల్లాంటి అంశాలతో విదేశీ ప్రయాణాలపై ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో ఫారిన్ ట్రావెల్ సెగ్మెంట్ గణనీయంగా విస్తరిస్తోంది. 2024లో విదేశీ పర్యటనల వ్యయాలు సుమారు 18.82 బిలియన్ డాలర్లుగా ఉండగా 2034 నాటికి 55.39 బిలియన్ డాలర్లకు పెరుగుతాయనే అంచనాలు ఉన్నాయి. 2025లో భారత్ నుంచి విదేశాలకు వెళ్లే వారి సంఖ్య 6 శాతం పెరిగి 3.27 కోట్లకు చేరినట్లు గణాంకాలు చెబుతున్నాయి. విదేశీ ప్రయాణాల విషయంలో 2019లో 10వ స్థానంలో ఉన్న భారత్ 2027 నాటికి అయిదో స్థానానికి చేరుకుంటుందనే అంచనాలు నెలకొన్నాయి. ఇది సంతోషించాల్సిన విషయమే అయినప్పటికీ ప్రస్తుతం డాలర్ నిల్వలను కాపాడుకోవాల్సి వస్తుండటంతో అనవసర విదేశీ పర్యటనలకు కళ్లెం వేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

### దేశీ ట్రావెల్‌కి దన్ను..

విదేశీ ప్రయాణాలు తగ్గించుకోవాలన్న ప్రధాని మోదీ పిలుపుతో దేశీయంగా పర్యాటకానికి ఊతం లభించవచ్చని పరిశ్రమ వర్గాలు ఆశిస్తున్నాయి. ఇన్‌క్రెడిబుల్ ఇండియా ప్రచార కార్యక్రమం ద్వారా విదేశీ టూరిస్టులను కూడా ఆకర్షించగలిగితే ఆ విధంగా ఫారెక్స్‌ని సమకూర్చుకునేందుకు వీలవుతుందని ట్రావెల్ వర్గాలు చెబుతున్నాయి.

### విదేశీ ఫ్లైట్స్ రేట్లకు రెక్కలు..

ఇంధన వ్యయాలు, గగనతలాలపై ఆంక్షలు, నిర్వహణపరమైన అనిశ్చి?చతులతో ఇప్పటికే పలు అంతర్జాతీయ రూట్లలో ఫ్లయిట్ చార్జీల రేట్లు ఆకాశాన్నంటుతున్నాయి. ఎయిరిండియాలాంటి దేశీ విమానయాన సంస్థలు భారాన్ని భరించలేక కొన్ని రూట్లలో ఫ్లయిట్స్‌ని రద్దు కూడా చేస్తున్నాయి. వచ్చే మూడు నెలల వ్యవధిలో వారానికి దాదాపు వంద ఇంటర్నేషనల ఫ్లయిట్ సర?వసులను తగ్గించుకుంటున్నట్లు ఎయిరిండియా తెలిపింది. అలాగే ఏడు రూట్లలో సర?వసులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. దీనితో మొత్తం మీద విదేశీ రూట్లలో సీట్లు సుమారు 27 శాతం తగ్గుతాయని పేర్కొంది. పశి?చమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగినంత వరకు ఇంటర్నేషనల్ ఫ్లయిట్స్‌పై ప్రభావం తప్పదని ట్రావెల్ బుకింగ్ అగ్రిగేటర్ సంస్థ ఇక్సిగో వర్గాలు పేర్కొన్నాయి.

# మత్స్య సంక్షోభం

ఐసిఏఆర్-సిఎంఎఫ్ఆర్ఐ విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం రాష్ట్రంలోని సముద్ర మత్స్యరంగం తీవ్ర సంక్షోభం దిశగా ప్రయాణిస్తోంది. ఈ నివేదిక ప్రకారం 2025లో రాష్ట్రంలో సముద్ర చేపల ఉత్పత్తి 1.52 లక్షల టన్నులు మాత్రమే! ఇది 2024తో పోలిస్తే 13 శాతం, 2023తో పోలిస్తే 20 శాతం తగ్గుదల. 2022లో సుమారు 2.16 లక్షల టన్నుల వద్ద ఉన్న ఉత్పత్తి మూడేళ్లలోనే దాదాపు మూడో వంతు క్షీణించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. కాకినాడ, విశాఖపట్నం వంటి హార్బర్లు చేపల వేటలో ఇప్పటికీ కీలకంగా ఉన్నప్పటికీ ఇక్కడ కూడా ఉత్పత్తి తగ్గుతోంది. ఈ నివేదిక ప్రకారం ఈ రెండు జిల్లాలలోనూ మోటరైజ్డ్ పడవల వేట 35 శాతం పడిపోయింది. ఆగస్టు -- అక్టోబర్ మధ్య ఐదు వారాలకు పైగా సముద్రంలోకి వెళ్లలేకపోయామని స్థానిక మత్స్యకారులు చెబుతుండగా, మరోవైపు భారీ మెకనైజ్డ్ బోట్లు, మల్టీ డే ట్రాలర్లతో డీప్ సీ ఫిషింగ్ అడ్డు, అదుపు లేకుండా సాగుతోంది. దీంతో చిన్న మత్స్యకారుల జీవనం కుదేలవుతోంది. అదే సమయంలో సముద్ర జీవ వైవిధ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. 2024లో నమోదైన 404 సముద్ర జీవజాతులు 2025లో 371కు పడిపోయినట్లు నివేదిక పేర్కొంది. ఇండియన్ మాకరెల్ వంటి ప్రధాన చేపల మార్కెట్ లభ్యత (ల్యాండింగ్స్) కొన్ని సంవత్సరాలలోనే 32 వేల టన్నుల నుంచి 9 వేల టన్నులకు పడిపోయిందని నివేదికలో పేర్కొన్నారు. రిబ్బన్ ఫిష్ లభ్యత కూడా తగ్గుతోంది. శ్రీకాకుళం-విజయనగరం ప్రాంతంలో ఉత్పత్తి గణనీయంగా తగ్గుతోందని, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కృష్ణా జిల్లాల్లో వేట దినాలు తగ్గడంతో పాటు, కొన్ని రకాల చేపలు దొరకడం లేదని నివేదిక తెలపడం గమనార్హం. ఈ పరిణామాలను సముద్ర పర్యావరణ వ్యవస్థలో వస్తున్న మార్పులకు సంబంధించిన స్పష్టమైన హెచ్చరికగా భావించాలి. ఈ సంక్షోభాన్ని కేవలం తుఫానులు, వాతావరణ మార్పులతో మాత్రమే పరిమితం చేయలేం. తీర ప్రాంతంలో వేగంగా విస్తరిస్తున్న పారిశ్రామికీకరణ, పోర్టులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, ఆక్వా పరిశ్రమలు, రసాయన కాలుష్యం, సముద్ర తీరాల ఆక్రమణ, మడ అడవుల విధ్వంసం ఇవన్నీ కలిసి తీర ప్రాంత పర్యావరణాన్ని, సముద్ర జీవవ్యవస్థను కుదేలు చేస్తున్నాయి. పోర్టుల కోసం జరిగే డ్రెడ్జింగ్ వల్ల చేపల గుడ్ల పెంపక ప్రాంతాలు నాశనమవుతున్నాయి. రసాయన పరిశ్రమలు, థర్మల్ ప్లాంట్ల నుంచి విడుదలయ్యే వేడి నీరు సముద్ర ఉష్ణోగ్రతలను పెంచి చేపల వలసలను మార్చేస్తోంది. ఆక్వా పరిశ్రమల రసాయన వ్యర్థాలు, యాంటీబయోటిక్స్ సముద్ర జలాల్లో కలవడం వల్ల తీర ప్రాంత జీవ వైవిధ్యంపై తీవ్రంగా ప్రభావం చూపుతోంది. ఇటీవల ఆలివ్‌రిడ్లే తాబేళ్ల పరిరక్షణ ఒక సవాల్‌గా మారిన విషయం తెలిసిందే. తాజాగా తెరమీదకు వచ్చి రేర్ ఎర్త్ మినరల్స్ తవ్వకాల ప్రతిపాదన కొత్త ప్రమాదాన్ని తీసుకువచ్చింది. ు



తీరంలో ఇల్మెనైట్, మోనజైట్ వంటి ఖనిజాల తవ్వకాలు ప్రారంభమైతే తీరప్రాంత ఇసుక సహజ సమతుల్యత దెబ్బతినే ప్రమాదం ఉంది. అదే జరిగితే తీర ప్రాంతం వేగంగా క్షీణిస్తుందని పలు అంతర్జాతీయ అధ్యయనాలు చెబుతున్నాయి. మోనజైట్‌లో ఉండే థోరియం కారణంగా రేడియేషన్ ప్రమాదాలు తలెత్తే అవకాశం ఉందన్న ఆందోళనను పర్యావరణవేత్తలు వ్యక్తం చేస్తున్నారు. సముద్ర తీరాన్ని కేవలం కాసులు కురిపించే ప్రాంతంగా చూడటం సరికాదు. నిజానికి అది కోట్లాది మంది తీరప్రాంత ప్రజల జీవనాధారం, ఆహార భద్రతకు మూలం, ప్రకృతి సమతుల్యతకు అత్యంత కీలకమైన జీవవ్యవస్థ. కానీ బ్లూ ఎకానమీ' పోర్ట్ ఆధారిత వృద్ధి' 'రేర్ ఎర్త్ మినరల్స్' పేర్లతో చేపడుతున్న ప్రాజెక్టులు చివరకు కార్పొరేట్ల ఖజానాలను పెంచడానికే పరిమితమవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే అదాని ప్రదేశ్‌గా మారిందన్న విమర్శలు ఉన్నాయి. మత్స్యకారుల జీవన భద్రత, సముద్ర పర్యావరణ పరిరక్షణ, తీర జీవవైవిధ్య సంరక్షణను విస్మరించి వాణిజ్య ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తే మరిన్ని తీవ్ర పరిణామాలు చోటుచేసుకునే ప్రమాదం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కోవాలి. ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇస్తూనే పర్యావరణ హిత విధానాలను అమలు చేయాలి. సముద్రాన్ని కాపాడటం అంటే కేవలం ప్రకృతిని కాదు. మత్స్యకారుల భవిష్యత్తును, తీర ప్రజల అస్తిత్వాన్ని, సమాజ ఆహార భద్రతను కాపాడటమే అన్న విషయాన్ని పాలకులు గుర్తించాల్సిన సమయం వచ్చింది.

శ్రీ వార్త
జాతీయ తెలుగు దినపత్రిక
బుధవారం - 23 - సెప్టెంబర్ - 2026

## గుంటూరు అభివృద్ధికి సహకరించిన ముఖ్యమంత్రికు ప్రత్యేక ధన్యవాదాలు

### ఏపీ హజ్ కమిటీ చైర్మన్ హాజీ షేక్ హసన్ భాష



గుంటూరు , సెప్టెంబర్ 22, శ్రీవార్త న్యూస్:వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో గుంటూరు నగర అభివృద్ధికి సంబంధించి రూ.205 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి నా తరపున, గుంటూరు నగర



ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఏపీ హజ్ కమిటీ చైర్మన్ హాజీ జనాబ్ షేక్ హసన్ భాష తెలిపారు.గుంటూరు నగర మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పన మరియు నగర సమగ్ర అభివృద్ధికి ఈ నిధుల కేటాయింపు దోహదపడనుంది.గుంటూరు నగర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ రూ.205 కోట్ల నిధులు మంజూరు చేసిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

## టీచర్ల మనోభావాలతో ఆడుకునే గొడ్డలి పార్టీ గూండాలకు గుణపాఠం తప్పదు

### దాడి చేసిన ప్రతి ఒక్కరిపైనా చర్యలు తప్పవని మంత్రి కొల్లు రవీంద్ర వార్నింగ్



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ ఫేక్ స్పోర్ట్స్ సర్టిఫికెట్ల ఆరోపణలపై ఉపాధ్యాయులు సంధించిన ప్రశ్నలకు జగన్ రెడ్డి అండ్ కో సమాధానం చెప్పాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర డిమాండ్ చేశారు. జగన్ రెడ్డి బతుకే ఫేక్. అతని పార్టీ ఫేక్. చెప్పే ప్రతి మాటా ఫేక్. ఇప్పుడు డీఎస్సీ ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులపై కూడా ఫేక్ ఆరోపణలు చేస్తున్నాడని మండిపడ్డారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా రాష్ట్రంలో అత్యంత పారదర్శకంగా డీఎస్సీ నియామకం జరిగింది. ఇచ్చిన హామీ మేరకు 16వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. ఐదేళ్లు అధికారంలో ఉండి ఒక్క ఉపాధ్యాయ ఉద్యోగం కూడా భర్తీ చేయని జగన్ రెడ్డి. అత్యంత పారదర్శకంగా జరిగిన నియామకాలపై దాడి చేస్తున్నాడు. ఎంతో శ్రమించి స్పోర్ట్స్ సర్టిఫికెట్లు పొంది, తద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందిన వారిపై దాడులకు తెగబడుతున్నాడు.శాప్ కార్యాలయం ముట్టడి పేరుతో ఉపాధ్యాయులపై రాళ్లు వాటర్ బాటిళ్లతో దాడి చేయడం సిగ్గుచేటు. దాడులు, హత్యలు జగన్ రెడ్డికి అలవాటుగా మారిపోయాయి. ఫేక్ సర్టిఫికెట్లు ఆరోపణలపై స్వయంగా ఉపాధ్యాయులే వచ్చి నిలదీసినా వైసీపీ నేతలకు సిగ్గురాలేదు. వీధి రౌడీలు, గంజాయి మూకలతో శాప్ కార్యాలయంపై, ఉపాధ్యాయులపై దాడికి పాల్పడ్డారు. గొడ్డలి పార్టీ అనేందుకు జగన్ రెడ్డి చేస్తున్న చేష్టలే నిదర్శనం. జగన్ రెడ్డి పదోతరగతిలోనే ప్రశ్నా పత్రాలు కొట్టేశాడు. అధికారంలో ఉన్న ఐదేళ్లు ఉపాధ్యాయుల్ని ముప్పుతిప్పలు పెట్టాడు. మద్యం షాపుల ముందు కాపలా పెట్టాడు. మరుగుదొడ్లు కడిగించి ఫోటోలు తీయించాడు. ఇప్పుడు ఇలా తప్పుడు ఆరోపణలతో వారి ఆత్మాభిమానాన్ని దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నాడు. శాప్ కార్యాలయంపై దాడిలో భాగస్వాములైన ప్రతి ఒక్కరిపైనా కఠిన చర్యలు ఉంటాయి. చట్టాన్ని అతిక్రమించిన ప్రతి ఒక్కరిపైనా కేసులు తప్పవు. అసత్య ఆరోపణలు చేసి ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయాలని ప్రయత్నించినా, మనోవేధనకు గురి చేసిన గొడ్డలి పార్టీ గూండాలందరికీ గట్టిగా బుద్ధి చెబుతామని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

## నిజాంపేట్ ఒకటవ బ్లాక్ నందు గణపతికి పూజలు, భారీ అన్నదానం





హైదరాబాద్,శ్రీ వార్త ప్రత్యేక ప్రతినిధి గణపతి నవరాత్రి ఉత్సవాలుహైదరాబాదు నగరంలోని నిజాంపేట్ ప్రాంతంలో ఎంతో వైభవంగా జసరుగుతున్నాయి.సోమవారం గణనాధునికి పూజలు, భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. బుధవారం గణపతి నిమజ్జన కార్యక్రమాలు ఎంతో వైభవంగా జరగనున్నాయి. ఈ నెల 25 వ తేదీతో గణపతి నవరాత్రులు,నిమజ్జన కార్యక్రమాలు ముగియనున్నాయి.

## ఖాజ్ పల్లిలో గణపతికి ఘనంగా పూజలు





ఖాజ్ పల్లి హైదరాబాదు శ్రీ వార్త ప్రత్యేక ప్రతినిధి గత తొమ్మిది రోజులుగా వినాయక స్వామికి ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. ఖాజ్ పల్లి లో శ్రీ సాయి కౌంటీలో ఎంతో వైభవంగా వినాయక స్వామికి పూజలు నిర్వహిస్తున్నారు. అన్నదానం కార్యక్రమం కూడా జరిగింది. శుక్రవారం వరకు గణేష స్వామికి పూజా కార్యక్రమాలు కొనసాగుతుంది.

## పెడన పట్టణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దాలి...జిల్లా కలెక్టర్ డీకే బాలాజి

పెడన శ్రీ వార్త న్యూస్ పెడన పట్టణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా 123 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో రూ.11,359 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గం కడపల్లెలో నిర్వహించిన కార్యక్రమంలో వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా పెడన పురపాలక సంఘ పరిధిలో పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం) కింద మంజూరైన రూ.12 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు పెడన పట్టణం బ్రహ్మపురం రోడ్డులోని దేవాంగ కళ్యాణ మండపంలో మంగళవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, పెడన నియోజకవర్గ శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్‌తో కలిసి వర్చువల్‌గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పెడన పట్టణ పరిధిలో ఒకేసారి సుమారు రూ.12 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరగడం పట్టణ అభివృద్ధిలో ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందన్నారు. రోడ్డు విస్తరణ, సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణం తదితర మౌలిక వసతుల పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్, పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు.పట్టణాన్ని అభివృద్ధి చేయడం ప్రభుత్వం, మున్సిపాలిటీ బాధ్యత మాత్రమే కాదని, ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం నిధులు సమకూర్చి రోడ్లు, డ్రైన్లు వంటి మౌలిక వసతులు కల్పించగలదని, అయితే వాటిని పరిశుభ్రంగా, సక్రమంగా నిర్వహించుకోవాల్సిన బాధ్యత ప్రజలపైనా ఉంటుందన్నారు. సింగపూర్ నగరం పరిశుభ్రత, క్రమశిక్షణతో అభివృద్ధి చెందిన తీరును ఉదాహరణగా పేర్కొంటూ ప్రజలు, ప్రభుత్వం కలిసి పనిచేస్తే పట్టణాలను మరింత సుందరంగా తీర్చిదిద్దవచ్చన్నారు.తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించడం, రోడ్లపై చెత్త వేయకపోవడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి చిన్న చిన్న మార్పులను ప్రతి ఒక్కరూ తమ రోజువారీ జీవితంలో పాటించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల డ్రైన్లు పూడుకుపోయి మురుగునీరు రోడ్లపై ప్రవహించడం, దోమలు పెరగడం వంటి సమస్యలు తలెత్తడంతో పాటు కొత్తగా నిర్మించిన రోడ్లు కూడా దెబ్బతినే అవకాశం ఉంటుందని తెలిపారు.రూ.12 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నందున రోడ్లకు అడ్డంగా ఉన్న మెట్లు, ఇతర నిర్మాణాలను తొలగించాల్సి వస్తే ప్రజలు సహకరించాలని కోరారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సీసీ రోడ్లకు అవసరమైన క్యూరింగ్ ప్రక్రియను కాంట్రాక్టర్లు సక్రమంగా చేపడుతున్నారా లేదా ప్రజలు కూడా పర్యవేక్షించాలని సూచించారు. రోడ్డు నాణ్యతగా నిర్మించబడి, దీర్ఘకాలం మన్నేలా చేయడంలో ప్రజల భాగస్వామ్యం కూడా కీలకమన్నారు.పెడన పట్టణానికి నిధులు మంజూరు కావడానికి కృషి





చేసిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, అంచనాలు రూపొందించి పనులకు అనుమతులు వచ్చేలా కృషి చేసిన పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ తదితరులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.కార్యక్రమంలో మచిలీపట్నం ఆర్డిఓ కే సాంబశివరావు, పబ్లిక్ హెల్త్ డిఈ ప్రవీణ్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొడ్డు వేణు గోపాల్, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పట్టణ మౌలిక సదుపాయాల కల్పనలో చారిత్రక అడుగు

### రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన హర్షణీయం

### మచిలీపట్నంలో రూ.51 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర







మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ఒకే రోజు రాష్ట్ర వ్యాప్తంగా శంకుస్థాపనలు చేయడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు మచిలీపట్నంలోని రూ.51 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా శంకస్థాపన చేశారు. కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఈ రోజు బృహత్తర అడుగు వేశాం. హ్యామ్ ప్రోగ్రామ్ కింద రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుని.26 జిల్లాల్లోని మున్సిపలిటీల పరిధిలో మౌలిక వసతులు కల్పించడానికి చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా రోడ్లు, పార్కులు, శ్మశాన వాటికలు, తాగునీటి వనరులు, మురుగు కాలువల అభివృద్ధికి ప్రాధాన్యమివ్వడం ఆనందంగా ఉంది.మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.51 కోట్ల విలువైన పనులకి శంకుస్థాపన చేశాం. దాదాపు రూ.27 కోట్లతో సీసీ రోడ్డు వేయనున్నాం. ఎంతో గొప్ప చరిత్ర కలిగిన మచిలీపట్నం మున్సిపాలిటీలో సీసీ రోడ్ల నిర్మాణానికి పునాది వేసింది తెలుగుదేశం ప్రభుత్వమే. మళ్లీ ఇప్పుడు 100% సిసి రోడ్లు వేసేలా.. ప్రణాళిక రచిస్తున్నాం. రూ.7.50 కోట్లతో మున్సిపల్ కార్యాలయం నిర్మాణం, పాలక మండలి సమావేశ కార్యాలయ నిర్మాణం చేపడతాం. రూ.15 కోట్లతో పార్కులు, శ్మశాన వాటికల్లో మౌలిక సదుపాయాలు కల్పించబోతున్నాం.మచిలీపట్నం మున్సిపాలిటీ చరిత్రలో మరి ఇంత పెద్ద ఎత్తున నిధులు తీసుకురావడం, శంకుస్థాపనలు చేయడం రికార్డు. గతంలో డిఎఫ్ఐడి ఫండ్స్ ద్వారా రూ.35 కోట్లు తీసుకొచ్చాం. ఇప్పుడు మరో రూ.51 కోట్లు హ్యామ్ కింద తీసుకొచ్చాం. గతంలో ఇక్కడ డ్రైనేజీల కోసం రూ.100 కోట్లు మంజూరయ్యాయి. కానీ వాటిని పూర్తి చేయకుండా వైసీపీ నేతలు నిర్వీర్యం చేశారు. మరోవైపు అమృత్ పథకం ద్వారా రూ.75 కోట్లు తీసుకొచ్చాం. ఆ నిధుల ద్వారా తాగునీటి ప్రాజెక్టులు, ఎస్టీపీలు ఏర్పాటు చేస్తాం. ఎస్టీపీల ద్వారా మురుగు నీటిని శుభ్రం చేసి. బయటకు పంపిస్తాం. 100% ఇంటర్నల్ డ్రైన్స్ పూర్తి చేస్తాం. అలాగే 15వ ఆర్థిక సంఘం నుండి రూ.13 కోట్లు తీసుకొచ్చాం. ఆ నిధులన్నింటినీ మచిలీపట్నం అభివృద్ధికి సద్వినియోగం చేస్తున్నాం. ఇంత భారీ స్థాయిలో నిధులు తీసుకొచ్చి మచిలీపట్నం అభివృద్ధికి అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి గారికి, పవన్ కళ్యాణ్ గారికి, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకి, యువనాయకుడు నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు. ప్రజల సహకారంతో అభివృద్ధి పనులన్నింటినీ పూర్తి చేస్తాం. మచిలీపట్నం నియోజకవర్గాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా మారుస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, బాబాప్రసాద్, రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ కార్పోరేషన్ డైరక్టర్ డాక్టర్ హసీం బెగ్, రాష్ట్ర బ్రహ్మణ కార్పోరేషన్ డైరక్టర్ పీ వీ ఫణి కుమార్, టౌన్ అధ్యక్షులు లోగిశెట్టి స్వామి, కూటమి నాయకులు, అదికారులు, పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గణనాధుని నిమజ్జన కార్యక్రమం



### మల్లన్న గుడి వద్ద కనక డప్పులు, శక్తి వేషాలు, డి.జె. నృత్యాలు ప్రదర్శన

### (ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు)

నిజాంపేట్,శ్రీ వార్త ప్రత్యేక ప్రతినిధి నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల కార్యక్రమం సోమవారం భారీ ఉరేగింపుతో ఘనంగా ముగిసింది. కనక డప్పులు, శక్తి వేషాలు, డి. జె. నృత్యాలు, భారీ రంగు రంగుల లైటింగ్ ఏర్పాటుచేశారు. భారీగా బాణా సంచా కాల్చారు. ఆలయ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఏనుగుల



మాధవ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస రెడ్డి అన్నదములు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అత్యంత ఘనంగా వైభవపేతంగా జరిగింది.గత 9 రోజులుగా అత్యంత వైభవంగా ఆలయ అర్చక స్వాములు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్, రాజు స్వామి ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా గణనాధునికి పూజలు నిర్వహించారు. నిజాంపేట్ టౌన్లో గణనాధుని భారీ ఊరేగింపు జరిగింది. బాణా సంచా కలుస్తూ, శక్తి వేషాల ప్రత్యేకతతో, డి. జె. నృత్యాలు, రంగు రంగుల భారీ లైటింగ్ పెద్ద ఆకర్షణంగా నిలిచాయి.ఆలయ కమిటీ పెద్దలు కృష్ణా రెడ్డి, నరసింహా రెడ్డి, ఏనుగుల వంశస్తుల కుటుంబాలకు చెందిన యువకులు ఈ వూరేగింపుకు నాయకత్వం వహించారు.



Pulisher,Owner and Editor kureti satish, printed by Teja cards and stationery ground floor 26-25-2durgi vari veedhi,opp Inox theater Gandhi nagar Vijayawada ,Andra Pradesh 520003.PRGS Nembar: APTEL/26/A4813, Editor: kureti satish,cell number:9866640784,H. No:21-651a,near Suvarna Kalyana mandapam,parasupeta machilipatnam Krishna Distric, Andra Pradesh.521001